


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 30 జనవరి 2026 — 13 పేజీలు





## మున్సిపల్ పోరులో ప్రధాన పార్టీల తర్జనభర్జన

- అభ్యర్థుల ఎంపికలో కొనసాగుతున్న సందిగ్ధం!
- ఇంకా తేలని ప్రధాన పార్టీల జాబితా
- నామినేషన్లకు నేడే ఆఖరు..




సూర్య రాజన్న సిరిసిల్ల.

సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికల వేడి పతాక స్థాయికి చేరింది. నామినేషన్ల దాఖలుకు నేడే చివరి రోజు కావడంతో జిల్లా కేంద్రంలో రాజకీయ వాతావరణం ఉత్కంఠభరితంగా మారింది. గెలుపు గుర్రాలను బరిలోకి దింపే క్రమంలో ప్రధాన పార్టీలైన బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపిలు తీవ్రమైన 'తర్జన భర్జన' పడుతున్నాయి. టికెట్ ఆశావహుల ఒత్తిడి, ఆంతరంగిక విభేదాల మధ్య అభ్యర్థుల ఖరారు పార్టీ నాయకత్వాలకు కత్తిమీద సాములా మారింది. 2లో

## జాతరలో ఉద్రిక్తత

- సమ్మక్క జాతరకు వెళ్లకుండా ఎమ్మెల్యే కుటుంబాన్ని అడ్డుకున్న పోలీసులు
- రోడ్డుపై బైఠాయించిన ఎమ్మెల్యే 2లో
- పోలీసులతో వాగ్వాదం

సూర్య, హుజురాబాద్

వీణవంక మండల కేంద్రంలోని సమ్మక్క- సారలమ్మ జాతరకు వెళ్తున్న ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కుటుంబాన్ని కేసి క్యాంపులో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పోలీసులు అడ్డుకున్నారు. గురువారం (మిగతా 2లో)





నిబంధనల ప్రకారం

## నామినేషన్ ప్రక్రియ

- అభ్యర్థుల సందేహాలు హెల్ప్ డెస్క్‌లో నివృత్తి చేయాలి
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి
- కరీంనగర్ నామినేషన్ కేంద్రాల పరిశీలన

సూర్య కరీంనగర్ ప్రతినిధి 2లో



రెండేళ్ల కాలంలో అభివృద్ధి చేయని

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

- రానున్న మూడేళ్లలో ఏమి అభివృద్ధి చేస్తాయి
- మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్
- 47వ, 21వ డివిజన్ల భారాస అభ్యర్థులు చల్ల స్వరూప రాణి, చల్ల హరిశంకర్ నామినేషన్ దాఖలు 2లో

సూర్య కరీంనగర్





## అభివృద్ధి మంత్రంతో అధికార పార్టీ.. ఉనికి కోసం ప్రతిపక్షాల పాట్లు...

సూర్య పెద్దపల్లి ప్రతినిధి 8లో

## వనం" నుండి "జనం"లోకి వనదేవతలు "సమ్మక్క సారలమ్మ"

సూర్య రామడుగు 2లో



# మున్సిపల్ పోరులో ప్రధాన పార్టీల తర్జనభర్జన

**సూర్య రాజన్న సిరిసిల్ల**

**-గులాబీ కోటలో కేటీఆర్ వ్యూహాలు**

తన సొంత నియోజకవర్గమైన సిరిసిల్లపై పట్టు నిలుపుకోవడమే లక్ష్యంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రంగంలోకి దిగారు. గురువారం రోజంతా సిరిసిల్లలోని తెలంగాణ భవన్‌లో పార్టీ శ్రేణులతో సుదీర్ఘ మంతనాలు జరిపారు.ఇప్పటికే పార్టీ తరఫున పోటీ చేసే 18 మంది అభ్యర్థుల పేర్లను ప్రకటించి కొంత వెసులుబాటు పొందినప్పటికీ, మిగిలిన 21 స్థానాల్లో అభ్యర్థుల ఎంపిక కష్టంగా మారింది.కొన్ని వార్డుల్లో ఇద్దరు ముగ్గురు గట్టి అభ్యర్థులు పోటీ పడుతుండగా, మరికొన్ని చోట్ల సరైన అభ్యర్థి దొరక్క పార్టీ నాయకత్వం సతమతమవుతోంది. సిరిసిల్ల మున్సిపాలిటీపై మరోసారి గులాబీ జెండా ఎగురవేయడం కేటీఆర్ ప్రతిష్టకు కీలకం కావడంతో ఆయన ఆచితూచి అడుగులు వేస్తున్నారు.

**-కాంగ్రెస్‌లో అభ్యర్థుల కొరత**

రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ పరిస్థితి సిరిసిల్లలో భిన్నంగా ఉంది. నామినేషన్లకు గడువు ముగుస్తున్నా అభ్యర్థుల అధికారిక జాబితా విడుదల కాకపోవడంతో ఆశావహులు అయోమయానికి గురవుతున్నారు. బలమైన అభ్యర్థుల కొరత వేధిస్తుండటంతో, బిఆర్ఎస్ నుంచి టికెట్ దక్కని రెబల్ అభ్యర్థులను తమ వైపు తిప్పుకోవాలని కాంగ్రెస్ భావిస్తోంది. బిఆర్ ఎస్ తన పూర్తి జాబితా ప్రకటించిన తర్వాతే తమ అభ్యర్థులను వెల్లడించాలని కాంగ్రెస్ ప్లాన్ చేస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది. అయితే, టికెట్ పై ధీమా ఉన్నవారు ముందస్తుగానే నామినేషన్లు దాఖలు చేస్తున్నారు.

**-బిజెపిలోనూ అదే సందిగ్ధం**

ప్రధాన ప్రతిపక్షంగా ఎదగాలని చూస్తున్న బిజెపి కూడా అభ్యర్థుల ప్రకటనలో వెనుకంజలోనే ఉంది. అధికారికంగా పేర్లు బయట పెట్టకపోయినప్పటికీ, క్షేత్రస్థాయిలో పట్టున్న నాయకులు నామినేషన్లు వేయాలని పార్టీ సూచించినట్లు తెలుస్తోంది. దీంతో బిజెపి తరఫున పోటీ చేయాలనుకున్న ఆశావాహులు నామినేషన్లు దాఖలు చేస్తున్నారు

**- నేడే చివరి రోజు.. ఏం జరుగుతుందో?**

మున్సిపల్ పీఠాన్ని దక్కించుకోవడానికి ప్రధాన పార్టీలన్నీ వ్యూహ ప్రతివ్యూహాల్లో మునిగిపో యాయి. నేడు నామినేషన్ల స్వీకరణ ముగియ నుండటంతో, చివరి నిమిషంలో బి-ఫామ్స్ ఎవరికి దక్కుతాయనేది ఆసక్తికరంగా మారింది. ముఖ్యంగా టీఆర్ఎస్ కాంగ్రెస్ తరపున పోటీ చేసే అభ్యర్థులు ఎవరన్న చర్చ జోరుగా సాగు తోంది. అభ్యర్థుల పేర్లు తెలిస్తే వారి బలం ఆధారంగా మున్సిపల్ పీఠం ఎవరికి దక్కనుందో ఊహించే అవకాశం కలుగుతుంది. ఈ నేపథ్యం లో అసమ్మతి సెగలు తగలకుండా పార్టీలు తమ అభ్యర్థులను ఎలా మేనేజ్ చేస్తాయో వేచి చూడాలి.

# నిబంధనల ప్రకారం నామినేషన్ ప్రక్రియ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలు తూచా తప్పకుండా పాటిస్తూ నామినేషన్ ప్రక్రియ పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఎన్నికల అధికారులను ఆదేశించారు.మున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయితో కలిసి పరిశీలించారు. కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాలలో సదుపాయాలు పరిశీలించారు. నామినేషన్ పత్రాల స్వీకరణకు సంబంధించి పలు సూచనలు చేశారు. హెల్ప్ డెస్క్, పోలీస్ బందోబస్తు తదితర అంశాలను పరిశీలిస్తూ, సపోర్టింగ్ స్టాఫ్ వివరాలు ఆరా తీశారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్ల ప్రక్రియను నిర్వహించాలని, నామినేషన్ దరఖాస్తు ఫారాలు తీసుకున్న వారి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. ఆయా డివిజన్ స్థానాలకు దాఖలైన నామినేషన్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి టీ పోల్ యాప్ లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. మున్సిపల్ ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లు లేకుండా పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ఎన్నికల సిబ్బంది పనితీరును పర్యవేక్షించాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.

**- కమాండ్ కంట్రోల్ సెంటర్ పరిశీలన**

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ ంలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ కేంద్రా న్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. నామినేషన్ కేంద్రాలు, హెల్ప్ డెస్క్, మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ద్వారా ఎన్నికల సిబ్బంది విధులను పర్యవేక్షించారు. కమాండ్ కంట్రోల్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, షిఫ్టుల వారీగా 24 గంటలు విధులు నిర్వహించాలని ఆదేశించారు. ముఖ్యమైన సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు తెలియ జేయాలని అన్నారు.


**- చొప్పదండి నామినేషన్ కేంద్రాల పరిశీలన**

చొప్పదండి మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా చొప్పదండి మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. హెల్ప్ డెస్క్ సిబ్బంది అభ్యర్థుల సందేహాలను నివృత్తి చేయాలని, ఎన్నికల కమిషన్ నియమ నిబంధ నలు స్పష్టంగా వివరించాలని తెలిపారు. చొప్ప దండి వార్డు స్థానాలకు అప్పటివరకు దాఖలైన నామినేషన్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. పలు నామినేషన్ పత్రాలను పరిశీలించారు. దాఖలైన నామినేషన్లకు సంబంధించి జిల్లా కేంద్రానికి సకాలంలో రిపోర్టులు పంపించాలని అన్నారు. నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, విధుల్లో ఉన్న ప్రభుత్వ సిబ్బంది నామపత్రాలు దాఖలు చేసే విషయంలో అభ్యర్థులకు అవసరమైన సహకారం అందిం చాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా, ఉన్నతాధికారులను సంప్రదించాలని సూచించారు. కలెక్టర్ వెంట చొప్పదండి మున్సిపల్ కమిషనర్ మనోహర్ ఉన్నారు.

# రెండేళ్ల కాలంలో అభివృద్ధి చేయని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

**సూర్య కరీంనగర్**

రెండేళ్ల కాలంలో తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రానున్న మూడేళ్లలో ఏమి అభివృద్ధి చేస్తా యని మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ విమర్శించారు. గురువారం రోజున 47వ, 21వ డివిజన్ల బారాస అభ్యర్థులు చల్ల స్వరూప రాణి, చల్ల హరిశంకర్‌ల నామినేషన్ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మొదటగా రాంనగర్లోని రమా సహిత సత్యనారాయణ స్వామి ఆలయంలో వారు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం డప్పు చప్పుల మధ్య భారీ ర్యాలీగా బయలుదేరి వెళ్లి నామినేషన్ వేశారు.



ఈ కార్యక్రమంలో పాల్గొని డివిజన్ ప్రజల ఉద్దేశించి ఎమ్మెల్యే గంగుల మాట్లాడారు. ఈ రెండేళ్ల కాలంలో తెలంగాణ రాష్ట్రానికి కరీంనగర్ నగరానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెండు రూపాయలు కూడా తీసుకు రాలేదని.. పొన్నం ప్రభాకర్ గాని ,బండి సంజయ్ గాని నగరానికి ఒక్క రూపాయి కూడా తీసుకురాలేదన్నారు 1,650 కోట్ల రూపాయలతో బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో నగరాన్ని అద్భుతంగా అభివృద్ధి చేశామన్నారు. కేవలం ఎన్నికల కోసం వచ్చే నాయకుల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండా లని ప్రజలకు సూచించారు. కాంగ్రెస్ బిజెపి పార్టీలు పాలనలో విఫలమయ్యాయని విమర్శి ంచారు. రాబోవు రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాదని.. బిజెపి పార్టీ ఎన్నటికీ కూడా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయలేదని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల సంక్షేమం కోసమే పుట్టిన పార్టీ టిఆర్ఎస్ అని .. తెలంగాణ రాష్ట్రంలో రాబోవు రోజుల్లో టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ రాబోతుందని దిమా వ్యక్తం



చేశారు. డిప్యూటీ మేయర్ గా చల్ల స్వరూప రాణి హరిశంకర్లు డివిజన్ ను అన్ని విధాల అభి వృద్ధి చేశారని.. వారు మీ ఇంటి బిడ్డగా ఉండి ప్రజల సంక్షేమం కోసమే పనిచేశారని.. వారిని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. డిప్యూటీ మేయర్ గానే ఇంత అభివృద్ధి చేస్తే.. మళ్లీ బిఆర్ఎస్ పార్టీ మేయర్ పీఠం కైవసం చేసుకున్న తర్వాత.. ఒక మేయర్ గా మీ డివిజన్లను ఎంతో అభివృద్ధి చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగుల వెంట వారి సోదరులు గంగుల సుధాకర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

## జాతరలో ఉద్రిక్తత

**(మొదటి పేజీ తరువాయి)**

ఎమ్మెల్యే కుటుంబ సభ్యులతో జాతరకు వెళుతుండగా కరీంనగర్ సిపి ఆదేశాలతో స్థానిక పోలీసులు అడ్డుకున్నారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని గృహ నిర్బంధానికి పోలీసులు యత్నిస్తున్నారన్న సమాచారంతో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి ఎమ్మెల్యేతో కలిసి వరంగల్ – కరీంనగర్ జాతీయ రహదారిపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పోలీసులు బిఆర్ఎస్ శ్రేణుల మధ్య వాగ్వాదం జరిగింది. సిపి సృజన్ రెడ్డికి ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. దీంతో తీవ్ర ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. సమ్మక్క– సారలమ్మ దర్శనానికి కుటుంబ సభ్యులతో వెళుతున్న తనను ఎందుకు అడ్డుకుంటున్నారని ఎమ్మెల్యే పోలీసులను ప్రశ్నించారు. నా దేవత దర్శనానికి నా కుటుంబ సభ్యులతో కలిసి నేను వెళ్లడాన్ని అడ్డుకోవడానికి సిపికి ఏమి అవసరం అంటూ ప్రశ్నించారు. హిందువునైన నన్ను సమ్మక్క దగ్గరికి వెళ్లడాన్ని ఎందుకు అడ్డుకుంటున్నారు... సమ్మక్క దర్శనం నేను చేసుకోవడం తప్పు అని ఆయన ప్రశ్నించారు. ఒక దశలో సిపి కి ఎమ్మెల్యేకి మధ్య తీవ్రమైన వాగ్వాదం జరిగింది. నా హక్కులను హరించే హక్కు సిపి కెక్కడిదని ఎమ్మెల్యే వాదించారు. పోలీసు జులుం నశించాలి.... అంటూ పెద్ద ఎత్తున బిఆర్ఎస్ నాయకులు నినాదాలు చేస్తూ రోడ్డుపై బైఠాయించారు. సుమారు గంటపాటు జాతీయ రహదారిపై రాకపోకలకు అంతరాయం కలిగింది. చివరికి కుటుంబ సభ్యులతో కలిసి నాలుగు వాహనాల్లో వెళ్లడానికి పోలీసులు అనుమతి ఇవ్వడంతో గొడవ సద్దుమణిగి ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో జాతరకు వెళ్లిపోయారు.

# వనం” నుండి “జనం”లోకి “సమ్మక్క సారలమ్మ” వనదేవతలు.

**- గద్దెలకు చేరిన “సమ్మక్క సారలమ్మ” వన దేవతలు..**

**- నిలువెత్తు “బంగారం”తో మొక్కులు**

**- పూనకాలతో శివసత్తులు.**

**- మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు.**

**సూర్య రామడుగు**

ఈనెల 28న రాష్ట్రవ్యాప్తంగా సమ్మక్క సారలమ్మ జాతర ప్రారంభమైంది. కాగా బుధవారం రామడుగు మండలంలోని గుండి గోపాలరావుపేట తిరుమలాపూర్ షానగర్ రామడుగు గ్రామాలలో సమ్మక్క సారలమ్మ జాతర ప్రారంభమయ్యాయి. బుధవారం సారలమ్మ దేవతను గురువారం సమ్మక్క వన దేవతలను సమ్మక్క సారలమ్మ గద్దెలకు కోయ పూజారులచే డప్పు చప్పుళ్ల మధ్యన అంగరంగ వైభవంగా తీసుకువచ్చారు.. బుధ గురువారాలలో మొక్కులు చెల్లించేందుకు భక్తులు పరిసర గ్రామాల ప్రజలు కార్లు ద్విచక్ర వాహనాలు ఆటోలు తదితర వాహనాలలో కుటుంబ సమేతంగా వచ్చి సమ్మక్క సారలమ్మ దేవతల గద్దెలను దర్శించుకుని నిలువెత్తు బంగారం పిల్లాపాపలతో మొక్కులు చెల్లించుకుంటున్నారు. శివసత్తులు పూనకాలతో ఊగుతూ సమ్మక్క సారలమ్మ పేరుతో గద్దెల చుట్టూ తిరిగి తమ మొక్కులు చెల్లించుకుంటున్నారు. ఆలయ కమిటీ నిర్వాహకుల ఆధ్వర్యంలో జాతర జరిగే స్థలంలో భక్తుల కోసం మౌలిక వసతులను పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు. త్రాగేందుకు మంచినీరు మరుగుదొడ్లతో పాటు పలు సౌకర్యాలను సకల ఏర్పాట్లు చేశారు. రామడుగు మండలం గుండి గోపాల్ రావు పేట తిరుమలపూర్ రామడుగు వెలిచాల గ్రామాలలో జరుగుతున్న సమ్మక్క సారలమ్మ జాతరకు పరిసర గ్రామాల ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చి జంపన్న వాగులో స్నానాలు చేసి మొక్కులు చెల్లించారు. బుధవారం సారలమ్మ దేవత గురువారం సమ్మక్క వన దేవతలను వనం నుండి జనంలోకి మేడారం కోయ పూజారులచే ఘనంగాపూజలు నిర్వహించి గద్దెలకు తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామాల సర్పంచులు గుమ్మడి మల్లేశం ఎదవెల్లి వనజ నరేందర్ రెడ్డి మోడీ రవీందర్ గునుకొండ శైలజ అశోక్ కుమార్ వీర్ల నర్సింగరావు ఎండి మోయిజ్ ఆలయ కమిటీ నిర్వాహకులు గౌడ సంఘాల అధ్యక్షులు మేడి శ్రీనివాస్ గౌడ్ ఏగోలపు కొమురయ్య గౌడ్ గోనెపల్లి రాజయ్య గౌడ్ ఆలయ కమిటీ నిర్వాహకులు కమిటీ సభ్యులు గ్రామస్తులు యువకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# సిరిసిల్లలో ఎన్నికల కోలాహలం

## - రెండో రోజు పోటెత్తిన నామినేషన్లు

**సూర్య రాజన్న సిరిసిల్ల**



సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల పర్వం రెండో రోజున అత్యంత ఉత్సాహంగా సాగింది. గురువారం ఉదయం నుండే కౌన్సిలర్ అభ్యర్థులు తమ అనుచరులు, అభిమానులతో కలిసి భారీ ర్యాలీలుగా మున్సిపల్ కార్యాలయానికి తరలి వచ్చారు. డప్పు చప్పుళ్లు, నినాదాల మధ్య మున్సిపల్ పరిసరాల్లో పండుగ వాతావరణం నెలకొంది. రెండవ రోజు వందకు పైగా నామినేషన్లు దాఖలు అయ్యాయి.

**- క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలన**

నామినేషన్ల ప్రక్రియను జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ గరిమా అగర్వాల్ స్వయంగా సందర్శించారు. కేంద్రాల వద్ద ఏర్పాట్లను పరిశీలించి, అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా త్వరితగతిన నామినేషన్లు స్వీకరించాలని అధికారులను ఆదేశించారు. శాంతిభద్రతల దృష్ట్యా సిరిసిల్ల డీఎస్పీ నాగేంద్ర చారి, పట్టణ సీఐ కృష్ణ ఆధ్వర్యంలో భారీ పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

**- 'నో డ్యూ' కోసం అభ్యర్థుల అవస్థలు**

ఒకవైపు నామినేషన్ల సందడి కనిపిస్తుండగా, మరోవైపు అభ్యర్థులు 'నో డ్యూ' సర్టిఫికెట్ల కోసం నానా ఇబ్బందులు పడ్డారు. మున్సిపల్ కార్యాలయం వద్ద సర్టిఫికెట్ల జారీలో జాప్యం జరగడంతో అభ్యర్థులు, వారి ప్రతిపాదకులు గంటల తరబడి వేచి చూడాల్సి వచ్చింది. అధికారుల సమన్వయ లోపంపై కౌన్సిలర్ అభ్యర్థులు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఒకేసారి పెద్ద సంఖ్యలో అభ్యర్థులు రావడంతో కౌంటర్ల వద్ద తోపులాట వంటి పరిస్థితి నెలకొంది.

**- శుక్రవారం ఆఖరి రోజు**

శుక్రవారం నామినేషన్ల దాఖలుకు చివరి రోజు కావడంతో, రేపు మరింత భారీగా నామినేషన్లు దాఖలయ్యే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. ప్రధాన పార్టీల అభ్యర్థులతో పాటు స్వతంత్రులు కూడా రేపు పెద్ద ఎత్తున తరలివచ్చే అవకాశం ఉంది.







## వేసవిలో నీటి సమస్య తలెత్తకుండా చూడాలి

**- వేసవిలో నీటి ఎద్దడి సమస్యను పరిష్కరించాలని సమీక్ష సమావేశం**

**సూర్య గంభీరావుపేట**



వేసవిలో నీటి సమస్య తలెత్తకుండా చూడాలని మండలంలోని గ్రామాల సర్పంచులకు, సెక్రటరీలకు అధికారులు సూచించారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఆర్ డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏంపిడిఓ రాజేందర్ మాట్లాడుతూ...గ్రామ పంచాయితీలలో ఉన్న వనరులను ఉపయోగించుకుని తాగునీటి సమస్య ను పరిష్కరించుకోవాలని సూచించారు. తాగు నీటి సమస్యలు రాకుండా ప్రణాళికలు తయారు చెయ్యాలని తెలిపారు. అగ్రహారం, కోళ్ల మద్ది నుండి మిషన్ భగీరథ నీరు సప్లై అవుతుందని, నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు మల్లు గారి పద్మ,రాజబోయిన అర్చన, బండ సుకన్య పిట్ల బాబుతో పాటు సర్పంచ్‌లు, మిషన్ భగీరథ అధికారులు, ఆర్డబ్ల్యూఎస్ అధికారిని హరిప్రియ, పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.

## వల్లంపట్లలో మహిళల భవనంకు స్థలవిరాళం

**సూర్య, ఇల్లంతకుంట**

ఇల్లంతకుంట మండలం వల్లంపట్ల గ్రామంలో స్వశక్తి మహిళ సంఘాల భవనం నిర్మాణానికి స్థలాన్ని కీ. శే.కట్ట సత్యనారాయణ రెడ్డి జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు సంపూర్ణ,కట్ట సౌమ్య శ్రీకాంత్ రెడ్డి, రుత్విక్ రెడ్డి రెండు గుంటల స్థలాన్ని గ్రామ పంచాయతీ కి అందజేశారు. అనంతరం స్థల దాతను పంచాయతీ పాలకవర్గం సన్మానించింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నేరెళ్ళ విజయ్, పంచాయతీ కార్యదర్శి తిరుపతి, ఉపసర్పంచ్ వంశీ, నరేందర్, సులోచన, రుచిత, కళ, వెన్నెల, అశోక్, శేఖర్, మధు, నాగరాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## అంగన్వాడి భవన నిర్మాణానికి భూమి పూజ

**- 12 లక్షల నిధులు మంజూరు**

**సూర్య బోయినపల్లి**



మండలం లోని తడగొండ గ్రామంలో అంగన్వాడి భవన నిర్మాణానికి గురు వారం భూమి పూజ నిర్వహించారు. గ్రామంలో అంగన్వాడి రెండవ కేంద్రం భవన నిర్మాణానికి 12 లక్షలు నిధులు మంజూరు అయినవి. ఈజీఎస్ ద్వారా ఎనిమిది లక్షలు, గ్రామపంచాయతీ 2 లక్షలు, అంగన్వాడీ నిధులు రెండు లక్షలుతో గ్రామ సర్పంచ్ ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ వెంకటేష్, పాలకవర్గం ఆధ్వర్యంలో భవన నిర్మాణం చేపడుతున్నట్లు తెలి పారు. ఈ కార్యక్రమంలో పిఆర్ ఏఈ సతీష్ రెడ్డి, గ్రామ పంచాయతీ అంగన్వాడి టీచర్ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## కేసీఆర్‌పై బురద చల్లాలని ప్రయత్నించడం అంటే సూర్యునిపై ఉమ్మి వేయడమే

**- బిఆర్ఎస్ నాయకులు గుంటి శంకర్**

**సూర్య బోయినపల్లి**



మండలంలో బిఆర్ఎస్ నాయకులు గుంటి శంకర్ కెసిఆర్‌పై సిట్ విచారణకు నోటీసులు ఇవ్వడంపై ఆయన ఖండిస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. చరిత్రను సృష్టించిన మహా నాయకుడు కేసీఆర్. ఆ చరిత్రను మలినం చేయాలని చూస్తున్న చరిత్రహీనుడు రేవంత్ రెడ్డి. తెలంగాణ సమాజమంతా కేసీఆర్ వెంటే ఉంది. మీ రాజకీయ వేధింపులకు భయపడే ప్రసక్తే లేదు. అధికారం శాశ్వతం కాదు.. ప్రజలే నీకు, నీ కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పే సమయం తొందర్లోనే ఉన్నదనీ మహా నీయుని ఎవరు ఏమి చేయలేరని ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు గుంటి శంకర్ అన్నారు.

## నేటి నుండి గాలిపల్లిలో ప్రారంభం కానున్న సీఎం కప్ క్రీడలు

**- ఎంపిడిఓ శశికళ**

**సూర్య, ఇల్లంతకుంట**

నేటి నుండీ మండలంలోని గాలిపల్లిలో సిఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలను గాలిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో క్రీడలను ప్రభుత్వం నిర్వాహిస్తున్నట్లు ఎంపిడిఓ శశికళ గురువారం ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు కబడ్డీ, ఖో ఖో, చెస్ క్రీడలు, శనివారం ఉదయం 10 గంటలకు వాలీబాల్, యోగా, అథ్లెటిక్స్ క్రీడలనునిర్వహించబడుతాయని తెలిపింది. క్రీడాకారులు ఆన్లైన్‌లో పేరు నమోదు చేసుకున్న వారు హాజరు కావాలని కోరారు. క్రీడల నిర్వహణకు మైదానాన్ని పూర్తి స్థాయిలో సిద్ధం చేసినట్లు తెలిపారు.

## అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న వ్యక్తి అరెస్టు

**సూర్య చందుర్తి**

ఆశీరెడ్డిపల్లి గ్రామ శివారులో ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్నట్టు నమ్మదగిన సమాచారం మేర తన సిబ్బందితో పాటుగా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నటువంటి గల ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహించిన అనంతరం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన అట్టపెల్లి సాయి కుమార్‌ని అరెస్టు చేసే రిమాండ్‌కు తరలించినట్లు ఒక ప్రకటనలో చందుర్తి ఎస్సై జె.రమేష్ తెలిపారు.

## యువత క్రీడలపై మక్కువ పెంచుకోవాలి

**- జంగంరెడ్డిపల్లి సర్పంచ్ పండుగ సునీత**

**సూర్య, ఇల్లంతకుంట**



యువత క్రీడల్లో మక్కువ పెంచుకోని, రాణించాలని జంగంరెడ్డి పల్లే గ్రామ సర్పంచ్ పండుగ సునీత తిరుపతి అన్నారు. గురువారం మండలంలోని జంగంరెడ్డిపల్లే గ్రామ ఉప సర్పంచ్ మల్లమారి శ్రీనివాస్ గ్రామ క్రికెట్ క్రీడాకారులకి జేర్సిలను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణిస్తూ, సమాజాసేవకై కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మంద పెద్ద బాల్ రెడ్డి,తూంకుంట లింగారెడ్డి, మంద సత్తిరెడ్డి,మారుపాక తిరుపతి,పసుపునుటి రవి,తడుకపెల్లి తిరుపతి,పండుగ రమేష్,తడుకపెల్లి నర్సింహులు,కుమ్మరవేని యాదగిరి,పండుగ కనుకచంద్రం,పండుగ అర్జున్,మల్లామారి రాజు, యువకులు పాల్గొన్నారు.

## దుండ్రపల్లిలో క్రీడా మైదానం ఏర్పాటు

**- సర్పంచ్ జంగం అంజయ్య**

**సూర్య బోయినపల్లి**



దుండ్రపల్లి గ్రామంలో యువతకు మంచి ఆరోగ్య అలవాట్లను అందించాలని వాలీబాల్, షటిల్ క్రీడా మైదానం ఏర్పాటు చేసిన సర్పంచ్ జంగం అంజ య్య, యువత చెడు సహవాసాలకు దూరంగా ఉండాలని అదే విధంగా యువతలో ఉన్న నైపుణ్యాలను వెలికి తీసి వారిని మంచి క్రీడాకారులుగా తయారు చేయాలని ఆలోచనలతో క్రీడలను ప్రోత్సహించాలని దుండ్రపల్లి యువతకు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గంగారెడ్డి,వార్డ్ మెంబర్స్ ఎండి యూసుఫ్, చిర్ర వంశీ, శేఖర్ రెడ్డి, సందీప్ రెడ్డి, రాజిరెడ్డి,అనిల్,జలపతి, శ్రీనివాస్ రెడ్డి గ్రామ యువ కులు పాల్గొన్నారు.

## విరగ భూసిన మామిళ్ళు...

**- మామిళ్ళకు ఆకుల కన్నా పూతనే ఎక్కువ కనిపిస్తున్న దృశ్యం**

**- రైతుల్లో ఆశలు రేకెత్తిస్తున్న మామిడి చెట్లు**

**సూర్య గంభీరావుపేట**



ఈ ఏడాది గంభీరావుపేట మండలంలో మామిడి చెట్లకు విపరీతంగా పూత పూసింది. ఆకుల కన్నా పూతే ఎక్కువగా మామిళ్ల కు కనబడుతుంది. దీంతో రైతులు మామిడి పంటపై ఆశలు చిగురించాయి. గతంలో ఎన్నడూ సరైన ధర లేక రైతులు నష్టాల పాలయ్యేవారు. ఈసారి ముందే పూత విరగబూయడంతో కాయలు ఎక్కువగా వచ్చి మంచి ధర ఉంటే దిగుబడి లాభదాయకంగా ఉంటుందని రైతులు ఆశతో ఎదురుచూస్తున్నారు.



నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

జగిత్యాల

శుక్రవారం 30 జనవరి 2026 4



# పట్టణ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తా

## - మాజీ కో ఆప్షన్ మొక్కును తీర్చిన ఎమ్మెల్యే

## - వెంకటేశ్వర ఆలయంలో తులాభారంలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**సూర్య, రాయికల్**

రాయికల్ పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి నిలువెత్తు బంగారంతో (బెల్లం) తులా భారంను జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ సమర్పించారు. ఈ సందర్భంగా రాయి కల్ మున్సిపల్ మాజీ కోఆప్షన్ సభ్యులు మహేంద్ర బాబు జగిత్యాల ఎమ్మెల్యేగా డాక్టర్ సంజయ్ కుమార్ 2023లో గెలుపొందాలని వెంకటేశ్వర స్వామి వారిని మొక్కుకోగా, అట్టి మొక్కును ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ నిలువెత్తు బెల్లం జోకి తులాభారం సమర్పించి మొక్కు తీర్చుకున్నారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాయికల్ పట్టణ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని,రాష్ట్ర ముఖ్యమంత్రి 5కోట్ల ఎస్.డి.ఎఫ్ నిధులు మంజూరు చేయటం జరిగిందని,రాయికల్ పట్టణ అభివృద్ధికి నిధులు



కేటాయిస్తానన్నారు.రాయికల్ పట్టణ వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి సైతం నిధులు మంజూరు చేస్తానని, పట్టణంలో హనుమాన్ ఆలయం,గుడికోట ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేయటం జరిగిందన్నారు.రాయికల్ పట్టణ అభివృద్ధి కి 15 కోట్లు మంజూరు చేయగా, ఇటీవల మంత్రితో కలిసి 7 కోట్ల 20 లక్షల అభివృద్ధి పనులకు భూమిపూజ చేయటం జరిగిందని,మరొక 7 కోట్ల 80 లక్షలతో అతి త్వరలో అభివృద్ధి పనులకు భూమిపూజ చేస్తాం అన్నారు.అన్నివర్గాల ప్రజలకు నిత్యం అందు బాటులో ఉండి అన్ని వర్గాల సంక్షేమం అభివృద్ధి కోసం కృషి చేస్తా అన్నారు.మన మతాన్ని ప్రేమి స్తూ ఇతర మతాలను గౌరవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమండ్లు,మాజీ వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి అచ్యుత రావు,పడిగెల రవీందర్ రెడ్డి, కోల శ్రీనివాస్,శ్రీనివాస్ గౌడ్, ఆలయ ఛైర్మన్ గంగాధర్,మాజీ కో ఆప్షన్ సభ్యులు మహేందర్ బాబు, నాయకులు మోర రామ్మూర్తి,రాయికల్ పట్టణ, మండల నాయకులు,ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కొడిమ్యాలలో ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం

## - ప్రజాపాలనకు నిదర్శనంగా సర్పంచ్ "గడ్డం జీవన్ రెడ్డి" నిర్ణయం

**సూర్య, కొడిమ్యాల**

కొడిమ్యాల మండల కేంద్రంలో ప్రతి గురువారం నిర్వహించే వార సంత కారణంగా మెయిన్ రోడ్డులో తీవ్ర ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతూ ప్రజలు నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి నెలకొంది. ప్రధాన రహదారిపై వాహ నాల రాకపోకలు నిలిచిపోవడంతో పాటు ప్రమా దాల ముప్పు కూడా పెరుగుతున్న నేపథ్యంలో, ప్రజల ఆవేదనను గుర్తించిన గ్రామ సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి సమస్యకు పరిష్కారం చూపిస్తూ కీలక నిర్ణయం తీసుకున్నారు.ప్రజల భద్రత, సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఇప్పటివరకు మెయిన్ రోడ్డుపై నిర్వహిస్తున్న వార సంతను అక్కడి నుంచి తొలగించి, గాంధీ విగ్రహం నుండి హై స్కూల్ మరియు పోలీస్ స్టేషన్ వరకు విస్తరించిన ప్రాంతంలో నిర్వహించేలా చర్యలు చేపట్టారు. ఈ నిర్ణయంతో ప్రధాన రహదారిపై ట్రాఫిక్ భారం గణనీయంగా తగ్గి, వాహనదా రులు నిర్భంధం లేకుండా ప్రయాణించే పరిస్థితి ఏర్పడింది.సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి తీసుకున్న ఈ నిర్ణయం ప్రజాప్రయోజన పాలనకు నిద



ర్శనమని మండల ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అధికారంలో ఉన్న ప్రతినిధులు సమస్యలను గమనించి క్షేత్రస్థాయిలో పరి ష్కారాలు చూపితేనే నిజమైన అభివృద్ధి సాధ్య మవుతుందనే విషయాన్ని ఈ చర్య చాటిచెప్పిం దని పలువురు నాయకులు వ్యాఖ్యానిస్తున్నారు. కొత్తగా ఏర్పాటు చేసిన వార సంత ప్రాంతంలో వ్యాపారులకు విశాలమైన స్థలం లభించడంతో పాటు కొనుగోలుదారులకు కూడా సౌకర్యవం తమైన వాతావరణం ఏర్పడింది. ముఖ్యంగా విద్యార్థులు, మహిళలు, వృద్ధులు ఈ మార్పుతో ఊరట పొందుతున్నారు. ట్రాఫిక్ సమస్య తగ్గడంతో పాటు ప్రమాదాల అవకాశాలు కూడా తగ్గాయని స్థానికులు పేర్కొంటున్నారు.ప్రజల సమస్యలపై స్పందిస్తూ, రాజకీయాలకు అతీ తంగా అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్న గ్రామ



సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి పాలన పై ప్రజల్లో విశ్వా సం పెరుగుతోం దని రాజకీయ వర్గా ల్లో చర్చ సాగుతోంది. భవిష్యత్తులో కూడా ఇలాంటి ప్రజాహిత నిర్ణయాలు తీసుకోవాలని కొడిమ్యాల మండల ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. "కొడిమ్యాల మండల కేంద్రంలో ప్రతి గురు వారం జరిగే వార సంత వల్ల మెయిన్ రోడ్డులో ట్రాఫిక్ సమస్యలు తీవ్రంగా ఉండేవి. ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడు తున్నారని గమనించి, వారి సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకుని వార సంతను గాంధీ విగ్రహం నుండి హై స్కూల్ మరియు పోలీస్ స్టేషన్ వరకు నిర్వహిం చేలా నిర్ణయం తీసుకున్నాం. ఈ మార్పుతో ట్రాఫిక్ సమస్య తగ్గి ప్రజలకు భద్రత కలుగు తుంది. వ్యాపారులు, ప్రజల సహకారంతో ఈ వ్యవస్థను సవ్యంగా కొనసాగిస్తాం," అని గ్రామ సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి తెలిపారు.

# నామినేషన్ ప్రక్రియ పగడ్బంధీగా నిర్వహించాలి

## - జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

**సూర్య, జగిత్యాల ప్రతినిధి**

మున్సిపల్ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో జగిత్యాల మున్సిపల్ పరిధిలో ఎన్నికల నామి నేషన్ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా నామినేషన్ స్వీకరణకు చేసిన ఏర్పాట్లు గమనించి పలు సూచనలు చేశారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నామి నేషన్ ప్రక్రియ సజావుగా నిర్వహించాలని అధికా రులను ఆదేశించారు. ఎలాంటి పొరపాట్లు జర గకుండా నామినేషన్లు పూర్తి చేయాలని అధికా రులను ఆదేశించారు. నోటిఫికేషన్ ప్రక్రియ లో



భాగంగా నోటీస్ బోర్డుపై ప్రదర్శించిన విధానాన్ని పరిశీలించారు. నామినేషన్ స్వీకరణ సమయం లో ఆర్వో, ఏఆర్వోల విధులను క్షుణ్ణంగా వివ రించారు. అభ్యర్థులకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడా లన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా పై అధికారులను సంప్రదించాలని సూచించారు. అధికారులు అందరిని సమన్వయం చేసుకుంటూ తమ విధులు జాగ్రత్తగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ఆర్డీవో మధుసూదన్, డిపివో మదన్ మోహన్, మున్సిపల్ కమిషనర్ స్పందన, తహసీల్దార్ రాం మోహన్ రావు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బొమ్మెనలో ఘనంగా సమ్మక్క - సారలమ్మ జాతర

**సూర్య-కథలాపూర్**



మండలంలోని బొమ్మెన గ్రామంలో గురువారం సమ్మక్క-సారలమ్మ జాతర ఘనంగా జరిగింది.గ్రామ శివారులోని సమ్మక్క-సారలమ్మ గద్దెల వద్ద భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు.గంభీర్ పూర్, తాండ్రియాల, దూలూరు, తక్కల్లపల్లి, కథలాపూర్ గ్రామాల నుండి అధికంగా భక్తులు తరలి వచ్చి పూజల్లో పాల్గొన్నారు.ఈ జాతరలో సర్పంచు చిందరి సుధాకర్,ఉప సర్పం చ్ పిడుగు తిరుపతి రెడ్డి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రిడిటేషన్ ఉంటేనే వాహనాలపై స్టిక్కర్

**సూర్య, జగిత్యాల ప్రతినిధి**



సమాచార పౌరసంబంధాల శాఖ నుంచి అధికారి కంగా అక్రిడిటేషన్ కార్డులు పొందిన జర్నలిస్టులు మాత్రమే తమ వాహనాలపై ప్రెస్ అని రాసుకో వాలని, లేదా స్టిక్కర్లు వేసుకోవడాలని డీపీఆర్వో పల్లికొండ నరేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అక్రిడిటేషన్ లేని వ్యక్తులు వాహనాలపై 'ప్రెస్' అని రాసుకోవడం మోటారు వాహన చట్టా నికి విరుద్ధమన్నారు. ఈ మేరకు రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ కమిషనర్ ప్రియాంక ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు. నిబంధనలు ఉల్లంఘించేవారిపై చట్టపరమైన చర్యలు తీసు కుంటామన్నారు. వాహనాలపై అనధికారికంగా 'ప్రెస్' స్టిక్కర్లు వేసుకున్నవా రిని గుర్తించేందుకు తనిఖీలు చేస్తామని తెలిపారు.

# రేషన్ డీలర్ అధ్యక్షుడికి సన్మానం

**సూర్య, మల్లాపూర్**



మండల రేషన్ డీలర్స్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన గుండం పల్లి గ్రామానికి చెందిన దప్పుల నర్సయ్యను సిరిపూర్ మాజీ సర్పంచ్ నల్ల బాపురెడ్డి గురు వారం ఘనంగా సన్మానించి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కోటగిరి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన ఎన్నికల వ్యయ పరిశీలకులు

**సూర్య, జగిత్యాల ప్రతినిధి**

రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జగిత్యాల జిల్లాకు నియ మితులైన ఎన్నికల వ్యయ పరిశీలకులు డి. శ్రీనివాస్ గురువారం ధర్మపురి జగిత్యాల మున్సిపాలిటీలలో జరుగుతున్న నామినేషన్ల సరళిని పరిశీ లించారు.ఈ సందర్భంగా ఎన్నికల వ్యయ పరిశీలకులు డి. శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు అందరు ఎన్నికల నియమావళి మేరకు విధులు నిర్వర్తించాలని అన్ని పత్రాలు నింపడం, సరైనా ధ్రువీకరణ పత్రాలు వంటివి రిటర్నింగ్ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలని రిటర్నింగ్ అధికారులకు సూచించారు. పోటీ చేసే అభ్యర్థు లు నిర్దేశించిన వ్యయ పరిమితి మేరకు ఖర్చులు చేయాలని అందుకు ప్రత్యేక బ్యాంక్ ఖాతా తీసుకోవాలని ఖర్చులు చేసిన మేరకు బిల్లులు సమర్పించాలని అలాగే పార్టీ పరంగా చేసే వ్యయం, పార్టీ తరుపున పోటీ చేసే అభ్యర్థి వ్యయం లను అన్నింటిని నమోదు చేయాలని సహాయ ఎన్ని కల వ్యయ పరిశీలకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, సహాయ ఎన్నికల వ్యయ పరిశీలకులు, రిటర్నింగ్ అధికారులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# వనం నుండి జనంలోకి...

## - గద్దెలపై కొలువు తీరిన వన దేవతలు సమ్మక్క సారలమ్మ...

## - సమ్మక్క రాక కోసం బారులు తీరిన భక్తులు

**సూర్య-పెద్దపల్లి రూరల్**

వనం నుండి జనంల కి వచ్చిన సమ్మక్క సారల మ్మలు గద్దెపై కొలువు తీరారు. కోరుకున్న వారికి కొంగు బంగారమై...కోరికలు తీర్చే తల్లులై... భక్తులకు దర్శనం ఇచ్చారు. ఎత్తు బంగారాలు, తలనీలాలు సమర్పించుకొని భక్తులు కోరికలు తీర్చాలని అమ్మవార్లను వేడుకున్నారు. కోయ పూజారులు సమ్మక్కను అంగరంగ వైభవంగా డబ్బు చప్పుల మధ్య తీసుకువచ్చి గద్దెలపై ఉంచారు. మండలంలోని తురకల మద్దికుంట హనుమంతుపేట గ్రామాల్లో జరిగే జాతరకు జన సందోహంతో నిండుకుంది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీస్ శాఖతోపాటు కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఏసీపీ కృష్ణ ఆదేశాలతో సీఐ ప్రవీణ్ కుమార్ సూచన మేరకు రూరల్ ఎస్సై మల్లేశం పటిష్ట బందోస్తు



ఏర్పాటు చేశారు. అలాగే విద్యుత్ అంతరాయం ఉండకుండా విద్యుత్ శాఖ, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు కూడా ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. హనుమంతుని పేటలో కమిటీ చైర్మన్ సుధాకర్ రావు, సర్పంచ్ మ్యాదగోని శ్రీనివాస్, రాంపల్లి, ముత్తారం, సర్పంచ్‌లు కనపర్తి సంపత్ రావు, కుమార్, ఉప సర్పంచ్ మేకల కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తిరుపతిరావు, బయ్యపు కొమురయ్య, బండి సతీష్,కందుల సదయ్య, చంద్ర శేఖర్, ధర్మపురి తురుకల మద్దికుంట జాతర కమిటీ చైర్మెన్ ముత్యాల తిరుపతి, సర్పంచ్ గోగు రాజయ్య, యూత్ కాంగ్రెస్ పెద్దపల్లి నియోజకవర్గం అధ్య క్షులు ముత్యాల నరేష్, జాతర కమిటీ ఉపాధ్యక్షు లు శ్రీనివాస్, మల్లేశం ప్రధానకార్యదర్శి శంకర య్య,సహాయ కార్యదర్శి ముత్యాల జగన్, కోశా ధికారి కనకట్ల స్వామి, కార్యవర్గ సభ్యులు నర్స య్య, రాజేశం, వెంకటస్వామి, రాజయ్య, సత్యనా రాయణ,శంకర్, దేవయ్య, సారయ్య, స్వామి, ఐలయ్య, భూమయ్య, తిరుపతి, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**- ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు...**

మండలంలోని తురకల మద్దికుంట గ్రామంలో ఎమ్మెల్యే చింతకుంట విజయరామారావు వనదేవ తలను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా జాతర కమిటీ సభ్యులు ఆయ నను ఘనంగా సన్మానించారు.

# సమ్మక్క సారలమ్మ జాతర భక్తులకు మెరుగైన సౌకర్యాలు

## - ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

**సూర్య-సుల్తానాబాద్**

సుల్తానాబాద్ మండలం,నారాయణపూర్ గ్రామం లో గురువారం రోజున సమ్మక్క, సారలమ్మల జాతరలో భాగంగా గురువారం మండలంలోని నారాయణపూర్ గ్రామంలో గద్దెలపై కొలువు తీరిన వనదేవతలకు ఎమ్మెల్యే చింతకుంట విజ యరమణ రావు దర్శించుకున్నారు.అనంతరం అక్కడే కొలువై ఉన్న గోవిందరాజు, పడిగిద్ద రాజును ఎమ్మెల్యే విజయరమణ రావు దర్శించు కొని మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ మండలంలోని నారాయణపూర్ గ్రామంలో



ఇచ్చిన హామీ మేరకు రూ. 1 కోటి రూపాయల నిధులతో సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం నూతనంగా తారు రోడ్డు నిర్మాణం పూర్తి చేయడం జరిగింది అని అన్నారు. ఇచ్చిన మాట నెరవేర్చడమే తప్పా మాట తప్పేది లేదని స్పష్టం చేశారు. సమ్మక్క సారలమ్మ జాతరకు విచ్చేసే భక్తులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా మెరుగైన సౌకర్యాలు కల్పించాలని జాతర కమిటీ వారికి గౌరవ ఎమ్మెల్యే విజయరమణ రావు సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు కాంగ్రెస్ నాయకులు శ్రీగిరి శ్రీని వాస్, పన్నాల రాములు, మండల రమేష్, దేవరేనేని సాగర్ రావు, కొండల్ రావు, మాధవ రావు నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# సజావుగా కొనసాగుతున్న పురపాలక నామినేషన్‌ల ప్రక్రియ

## - రామగుండంలో నామినేషన్ల స్వీకరణ కేంద్రాల పరిశీలన

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**సూర్య-గోదావరిఖని**

పెద్దపెల్లి జిల్లాలో పురపాలక ఎన్నికలకు సంబం ధించి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ సజావుగా కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన రామగుండం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ముబారక్ నగర్, సప్తగిరి కాలనీలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన నామి నేషన్ స్వీకరణ కేంద్రాలను స్థానిక సంస్థల అద నపు కలెక్టర్ అరుణశ్రీతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా



కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ రామ గుండం నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న 60 డివిజన్ లకు సంబంధించి నామినేషన్ల స్వీకరణ కోసం 8 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పా రు. పురపాలక ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ సజావుగా జరుగుతుందని, జనవరి 30 వ తేదీ వరకు నామినేషన్లను స్వీకరిస్తామని, జనవరి 31న నామినేషన్ల పరిశీలన పూర్తి చేసి సరిగ్గా నామినేషన్ దాఖలు చేసిన అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తామని తెలిపారు. నామినేషన్ తిరస్కరించిన అభ్యర్థులు ఫిబ్రవరి 1న సాయం త్రం 5 గంటల వరకు అప్పీల్ చేసుకునే అవ కాశం ఉందని, సదరు అప్పీల్స్‌ను ఫిబ్రవరి 2న పరిష్కరిస్తామని, ఫిబ్రవరి మూడవ తేదీ మధ్యా హ్నం 3 గంటల వరకు నామినేషన్ల ఉపసం హరణ గడువు ఉంటుందని చెప్పారు. ఫిబ్రవరి 3న సాయంత్రం పోటీ చేసే అభ్యర్థుల తుది జాబితా ప్రకటిస్తామని కలెక్టర్ తెలిపారు.

# మున్సిపల్ ఎన్నికల్లో లబ్ధికోసమే

**- తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు నోటీసులు**

**- జాతీయ బీసీ సంఘం నేషనల్ కోఆర్డినేటర్ స్వామి వివేక్ పటేల్**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



ఇచ్చిన హామీలు నెరవేర్చలేని కాంగ్రెస్ పార్టీ, డైవర్ష న్ పాలిటిక్స్‌లో భాగంగా మున్సిపల్ ఎన్నికల్లో లబ్ధిపొందేందుకే తెలంగాణ రాష్ట్ర తొలి సీఎం కేసీఆర్‌కు నోటీసులు జారీ చేసిందని జాతీయ బీసీ సంఘం నేషనల్ కోఆర్డినేటర్ స్వామి వివేక్ పటేల్ మండిపడ్డారు. ప్రజా వ్యతిరేకతను ఎదుర్కోలేక రాజకీయ కక్షసాధింపు చర్యలో భాగంగానే సిట్ చేత నోటీసులు జారీ చేయించారన్నారు. సిట్ అంటే సిట్, స్టాండ్ అంటే స్టాండ్ అనేలా సిట్ రేవంత్‌రెడ్డి చెప్పినట్లు నడుచుకుంటుందని, అందులో భాగంగానే ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు రోజుకు ఒక్కరి చొప్పున నోటీసులు జారీ చేస్తూ కుట్రలకు తెరతీస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రం తెచ్చిన ఉద్యమనాయకుడు కేసీఆర్ ఉద్యమ చరిత్రను చెరిపివే యాలని ఇలాంటి నోటీసుతో ప్రయత్నిస్తే తెలంగాణ అగ్నిగుండం అవు తుందని ఓ పత్రిక ప్రకటనలో హెచ్చరించారు. బీఆర్ఎస్ ఉద్యమ పార్టీ అని, ఈలాంటి రాజకీయ వేధింపులకు భయపడబోదని, న్యాయపోరాటంతో పాటు ప్రజల పక్షాన నిలబడి కాంగ్రెస్ అన్యాయపాలన పై బీఆర్ఎస్ కార్యకర్తలు పోరాటం చేస్తారన్నారు.

# విద్యుత్ శాఖ అధికారుల ప్రజబాట

**సూర్య జూలపల్లి**




మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో గురువారం విద్యుత్ శాఖ అధికారులు ప్రజాబాట కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఈ హరీష్, సర్పం చ్ తొగరు శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామంలోని పలు వీధులను సందర్శించి పలుచోట్ల నూతనంగా అవసరం ఉన్న స్తంభాలు,లూజ్ లైన్ స్తంభాలు గుర్తించారు. ఈ సందర్భంగా ఏఈ హరీష్ మాట్లాడుతూ గ్రామ రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలు కూడా పరిష్కరిస్తామని అవసరమైన మధ్య స్తంభాలు, నూతన స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు, లో వోల్టేజ్ సమస్యలు పరిష్కరిస్తామని,ఇంకా ఏమైనా విద్యుత్ సమస్యలు ఉన్నట్లయితే గ్రామ సర్పంచ్,పాలకవర్గం,విద్యుత్ అధికారులకు తెలుపాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జెల్ల కనకయ్య,లైన్ మెన్ సంపత్, జూని యర్ లైన్ మెన్,వెంకటేష్ వార్డు సభ్యులు తీగల అశోక్,పెసరు లచ్చయ్య, కల్లేపల్లి మహేందర్, గ్రామస్తులు బుర్ర మహేష్ రాజు కుమార్, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# సమ్మక్క సారలమ్మ దేవతలను దర్శించుకున్న జడ్జి గణేశ్

**సూర్య-సుల్తానాబాద్**



మండలంలోని నీరు కుళ్ల సమ్మక్క సారలమ్మ జాతర వన దేవతలను గురు వారం సుల్తానా బాద్ జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ్ దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం రంగనాయక స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. జాతర కమిటీ చైర్మన్ పొన్నం చంద్రయ్య గౌడ్ దర్శనానికి ఏర్పాట్లు చేసారు. జడ్జి వెంట కోర్టు సిబ్బంది ఉన్నారు.

# సమ్మక్క సారలమ్మ జాతరలో గాయత్రి డిగ్రీ మరియు పి.జీ కళాశాల ఎన్. ఎస్. ఎస్ విద్యార్థుల సేవలు

**సూర్య-పెద్దపల్లి రూరల్**

పెద్దపల్లి గాయత్రి డిగ్రీ & పి.జి.కళాశాలకు చెందిన ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు మండలంలోని హనుమంతుని పేట సమ్మక్క సారలమ్మ జాతరలో సేవలు అందించారు. పోలీసు శాఖ వారికి సహాయకరంగా ఉంటూ భక్తులను అప్రమత్తం చేయడం, క్యూలైన్లు నిర్వహించడం, రక్షణ చర్యలతోపాటు పలు రకాల సేవలు అందించారు. సమ్మక్క సారలమ్మ దర్శించుకోవడానికి వచ్చిన భక్తులు కూడా విద్యార్థుల సేవలు అభినందించారు. పెద్దపల్లి సి.ఐ. ప్రవీణ్ కుమార్, ఎస్.ఐ మల్లేష్, ఏ.ఎస్.ఐ. తిరుపతి, జాతర కమిటీ చైర్మన్ సుధాకర్ రావు, కళాశాల అధినేత అల్లంకి శ్రీనివాస్, ప్రిన్సిపాల్ జె.రవిందర్, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎం.ఏ.సమద్ మరియు అధ్యాపకబృందం విద్యార్థుల సేవలు అభినందించారు.



# వీణవంకలో పోలీస్ బందోబస్తు నడుమ సమ్మక్క గద్దెకు

## - సమ్మక్కకు స్వాగతం పలికిన ఎమ్మెల్యే కుటుంబం

**సూర్య, వీణవంక**

వీణవంక మండల కేంద్రంలో సమ్మక్క జాతర కమిటీ చైర్మన్లు పాడి రామకృష్ణ రెడ్డి, పాడి ఉదయ్ నందన్ రెడ్డిల నిర్వహణలో సమ్మక్కను భారీ పోలీస్ బందోబస్తు నడుమ తీసుకెల్లారు. కాగా మండలములో చల్లూరు, కోర్కల్, పోతిరెడ్డి పల్లి గ్రామాల్లో ఆయా జాతర కమిటీ చైర్మన్ లు బొంగోని రాజయ్య, కర్ర హరిన్ రెడ్డి, పరిపాటి రవీందర్ రెడ్డిల ఆధ్వర్యములో కోయా పూజా





రుల పూనకాల మధ్యలో భారీ ఊరేగింపుగా డప్పు చప్పుళ్ళు, నృత్యాల మధ్య సమ్మక్క గురు వారం రాత్రి గద్దెకు చేరుకుంది.

**- సమ్మక్కకు స్వాగతం పలికిన ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు**

హుజురాబాద్‌లో ఎమ్మెల్యే కుటుంబాన్ని అడ్డుకోవ డాన్ని నిరసిస్తూ వీణవంకలో ఎమ్మెల్యే ఇంటి ముందు బిఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు, గ్రామ స్థులు సుమారు మూడు వందల మంది మద్దతుదారులు చేరుకొన్నారు. సిపి గౌస్ ఆలం పర్యవేక్షణలో హుజురాబాద్ ఏసిపి మాధవి ఆధ్వర్యములో ఎలాంటి అవాంఛనీయ సంఘట నలు జరగకుండా ఏర్పాట్లు చేయగా, సమ్మక్క వనం నుండి గద్దెకు ఊరేగింపుకు జాతర కమిటీ తీసుకెళ్తుండగా పోలీసులు తన ఇంటి ముందు ఆపగా సమ్మక్కకు సాంప్రదాయ పద్దతుల్లో ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు స్వాగతం పలికారు.



# వీణవంక సమ్మక్క జాతరలో ఉద్రిక్తత

## - జాతరలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని అడ్డుకున్న పోలీసులు

## - తోపులాట... - ఎమ్మెల్యే దంపతులను తరలించిన పోలీసులు

**సూర్య, వీణవంక**

వీణవంక మండల కేంద్రంలో సమ్మక్క-సారలమ్మ జాతర వద్ద గురువారం తీవ్ర ఉద్రిక్తత నెలకొం ది. సమ్మక్క జాతరలో తాను దేవతలను దర్శనం చేసుకుంటానని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో జాతర జరిగే స్థలానికి వచ్చారు. దర్శనం చేసుకొని త్వరగా వెళ్లాలని పోలీసులు చెప్పగా సమ్మక్క దేవత వచ్చే వరకు తాను అక్కడే ఉంటానని గద్దెల వద్ద బైఠాయించారు. ఈ సందర్భంగా పోలీసులకు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. కోర్టు ఆదేశాల ప్రకారం మీరు వెళ్లాలని పోలీసులు ఎమ్మెల్యేతో వాదిం





చారు. దర్శనం చేసుకునే వరకు అక్కడి నుండి వెళ్లనని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ససేమిరా అని అనడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. పోలీసులతో ఎమ్మెల్యే వాగ్వాదం చేస్తుండడంతో పోలీసులు ఎమ్మెల్యేను అక్కడి నుంచి తరలించడానికి యత్నించడంతో తీవ్ర తోపులాట జరిగింది. ఈ సందర్భంగా పోలీసులతో ఎమ్మెల్యే దురుసుగా ప్రవర్తించారు. దీంతో స్వల్ప లాఠీ చార్జి జరి గింది. పోలీసులు బలవంతంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని, ఆయన సతీమణి శాలిని రెడ్డిని బలవంతన అక్కడి నుంచి కరీంనగర్ కు తరలించారు.

# నామినేషన్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్ పమేల సత్పతి

**సూర్య, చొప్పదండి**

చొప్పదండి మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా చొప్పదండి మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. హెల్ప్ డెస్క్ సిబ్బంది అభ్యర్థుల సందేహాలను నివృత్తి చేయా లని, ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలు స్పష్టంగా వివరించాలని తెలిపారు. చొప్పదండి వార్డు స్థానాలకు అప్పటివరకు దాఖలైన నామి నేషన్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. పలు నామినేషన్ పత్రాలను పరిశీలించారు. దాఖలైన నామినేషన్లకు సంబంధించి జిల్లా కేంద్రానికి



సకాలంలో రిపోర్టులు పంపించాలని అన్నారు. నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, విధుల్లో ఉన్న ప్రభుత్వ సిబ్బంది నామపత్రాలు దాఖలు చేసే విషయంలో అభ్య ర్థులకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, ప్రశాంత వాతావ రణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా, ఉన్నతాధికారులను సంప్రదించాలని సూచించారు. కలెక్టర్ వెంట చొప్పదండి మున్సి పల్ కమిషనర్ తోడేటి మనోహర్ మేనేజర్ ప్రశాంత్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# 21వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**సూర్య, కరీంనగర్**



కరీంనగర్ నగరంలోని విద్యానగర్ వాటర్ ట్యాంక్ సమీపంలో 21వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని గురువారం రోజున ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ప్రారంభించినారు. ఈ సందర్భంగా 21వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వల్ల హరిశంకర్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేసినారు.

# 25వ డివిజన్ బిజెపి తరపున నామినేషన్ దాఖలు చేసిన కటకం లోకేష్

**సూర్య, కరీంనగర్**



కరీంనగర్ నగరపాలక సంస్థ 25వ డివిజన్ (సుభాష్ నగర్) బిజెపి తరపున కటకం లోకేష్ గురు వారం రోజున నామినేషన్ దాఖలు చేశారు. కరీంనగర్ నగరపాలక సంస్థ 25 డివిజన్ ప్రజల ఆశీస్సులతో మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బిజెపి తరపున బరిలో నిలుస్తున్నట్లు కటకం లోకేష్ ఈ సందర్భంగా చెప్పారు.

# నేటితో ముగియనున్న నామినేషన్ ప్రక్రియ

## - మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్

**సూర్య, జమ్మికుంట**

రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 30.01.2026 శుక్రవారం సాయంత్రం 5 గంటలతో నామినేషన్ ప్రక్రియ ముగుస్తుందని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నామి నేషన్ వేసే అభ్యర్థులు పార్టీల ద్వారా గానీ, స్వతంత్ర్య అభ్యర్థులు గానీ శుక్రవారం సాయం త్రం 5 గంటల లోపు నామినేషన్ వేయాలని ఆయన అన్నారు. ఎన్నికల నిబంధనల మేరకు సాయంత్రం 5 గంటలు దాటిన తర్వాత నామి నేషన్ తీసుకోవడం కుదరదని ఆయన తెలి పారు. విధిగా అభ్యర్థులు 5 గంటల లోపే నామినేషన్ కేంద్రానికి చేరుకొని నామినేషన్ దాఖలు చేయాలని ఆయన పేర్కొన్నారు.



# ఈ నెల 31న సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలు

**సూర్య, రామడుగు**



సీఎం కప్ 2026 క్రీడా పోటీలను రామడుగు మండ ల స్థాయి పురుషులు, స్త్రీలు క్రీడా పోటీలను ఈ నెల 31న నిర్వహించనున్నట్లు రామడుగు మండలం ఇంచార్జ్ ఎంపీడీవో శ్రవణ్ కుమార్ తెలిపారు. ఈ క్రీడల్లో భాగంగా రామ డుగు షానగర్ వెదిర గోపాల్రావుపేట్ కొక్కెర కుంట రుద్రారం గోలి రామ య్యపల్లి క్లస్టర్ల పరిధిలో ఎంపికైన క్రీడాకారులు ఈ నెల31న ఉదయం 9 గంటలకు హాజరుకావలెను. వాలీబాల్ కోకో కబడ్డీ అథ్లెటిక్స్ యోగా పోటీలు నిర్వహించబడును. ఈ సమావేశంలో తాసిల్దార్ రాజేశ్వరి మండల విద్యా శాఖ అధికారి రంగనాథ శర్మ ఎస్సై రాజు, మండల వ్యాయామ ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

# గోపాల్ రావుపేట"లో పలు పనులకు తీర్మానం

## - తొలి "గ్రామ సభ"లో పలు పనులకు మోక్షం

**సూర్య, రామడుగు**



రామడుగు మండలం గోపాల్ రావుపేట గ్రామంలో గురువారం గ్రామపంచాయతీ కార్యా లయంలో గ్రామసభను ఏర్పాటు చేశారు. ఈ గ్రామ సభ గ్రామ సర్పంచ్ పెదవెల్లి వనజ నరేందర్ రెడ్డిల అధ్యక్షతన గ్రామ సభను నిర్వహించారు. ఈ గ్రామ సభలో గ్రామంలో పలు అభివృద్ధి పనులు చేయాలని పాలకవర్గ సభ్యులతో తీర్మానించారు. గత నెలలో జరి గిన సర్పంచ్ ఎన్నికల్లో గెలుపొందిన అనంతరం తొలి గ్రామ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎదవల్లి వనజ నరేందర్ రెడ్డి ఉపసర్పంచ్ బుర్ర నరేష్ గౌడ్ కార్యదర్శి శ్రీనివాస్ వార్డు సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.

# హనుమాన్ సాయి భజన మండలి ఆధ్వర్యంలో ఘనంగా హనుమాన్ సంకీర్తనలు

**సూర్య, చొప్పదండి**



కరీంనగర్ శ్రీ వేంకటే శ్వరా బ్రహ్మోత్సవాల కమిటీ ఆహ్వాన మేరకు చొప్ప దండి పట్టణ హనుమాన్ సాయి భజనమండలి మరియు సేవా సమితి బృందం చే హరినామ సంకీర్తనల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం అనంతరం ఆహ్వాన కమిటీ వారు భజనమండలి ప్రధాన సభ్యులు పిట్టల రఘు,దండె లింగన్న, లావణ్య దూస రాము,లావణ్య దంపతులను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో దండె కొంరయ్య, గాజుల రాజ్ కుమార్, మంచికట్ల మల్లేశం, సీపెల్లి రాజు,బత్తుల రవి, దూస లక్ష్మినర్సయ్య, కొక్కుల వెంకన్న, మహిళా సేవా సమితి సభ్యులు దూస శారధ, బ్రహ్మణపెల్లి లత,దండె జమున, గుర్రం అరుణ, దండె రమ, కొక్కుల వాణి, సిరిపురం భారతి,వెంగళ భారతి,భక్తులు పాల్గొన్నారు.

# ఉచిత ఆరోగ్య, వైద్య పరీక్షలు

**సూర్య, కరీంనగర్ టౌన్**



స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ ద్వారా ప్రారం భించబడిన డాక్ కేంద్ర వారిచే శిశు మందిర్‌లో ఉచిత ఆరోగ్య, వైద్య పరీక్షలు నిర్వహించబడ్డాయి. డాక్టర్ జి. శ్వేత నేతృత్వంలో పాఠశాలలోని విద్యార్థులకు, ఆచార్యులకు హైట్,వెయిట్, రక్త పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు.ఇట్టి కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ బి. అరుణ్, నర్స్ దివ్య, ఫార్మసిస్ట్ వి. రాజేష్ పాల్గొన్నారు. వీరికి పాఠశాల తరుపున కార్యదర్శి ఇంజనీర్ కోల అన్వార్‌రెడ్డి, ప్రధానాచా ర్యులు సముద్రాల రాజమౌళి కృతజ్ఞతలు తెలిపారు.

### తెలంగాణ రాష్ట్రంలో
# మున్నూరు కాపులు ఐక్యంగా ముందుకు సాగాలి
## - కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్

**సూర్య, కరీంనగర్**



తెలంగాణ రాష్ట్రంలో మున్నూరు కాపులు ఐక్యంగా ముందుకు సాగి అభివృద్ధి దిశలో ముందుకు పయనించాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన డైరీ ని గురువారం కరీంనగర్ లోని జ్యోతి నగర్‌లో కేంద్ర హోం శాఖ సహాయం మంత్రి బండి సంజయ్ కుమార్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్నూరు కాపు ఐక్యత సంక్షేమం కోసం కృషి చేయాలని అన్నారు. మున్నూరు కాపులందరినీ సంఘటిత పరచి చైతన్య పరచాలని అన్నారు. మున్నూరు కాపులందరినీ ఒక తాటి మీదికి తీసుకువచ్చి మున్నూరు కాపులందరినీ సంఘటిత పరిచలని కోరారు. నవ సమాజ నిర్మాణంలో మున్నూరు కాపుల పాత్ర కీలకమైనదని అన్నారు. ఈ కార్య క్రమంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర యువ జన ప్రధాన కార్యదర్శి సత్తినేని శ్రీనివాస్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి కూరగాయల తిరుపతి, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి బొల్లం లింగ మూర్తి, నాయకులు ఆవుల శ్రీనివాస్, మున్నూరు కాపు కుల బాంధవులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి
**- అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే**

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**



రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని తాగునీటి సమస్యలు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. కలెక్టర్ కార్యాలయం నుండి గ్రామీణ నీటి పారుదల శాఖ అధికారులు, సిబ్బందితో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రానున్న వేసవిలో గ్రామాలలో తాగునీటి సమస్యలు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్త ల్లో భాగంగా ఫిబ్రవరి 1నుండి 20 వరకు ప్రతి గ్రామంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని అన్నారు. తాగునీటి సమస్యలు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాలలో ఏదైనా తాగునీటి సమస్య ఉంటే టోల్ ఫ్రీ నంబర్ 1916 ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్ర మంలో జడ్పీ సీఈఓ శ్రీనివాస్, వివిధ మండలాల నుండి ఆర్. డబ్ల్యూ. ఎస్ అధికారులు, ఎంపీడీఓలు, ఎంపీఓలు, AEEలు పాల్గొన్నారు.

## ఎన్నికల అధికారుల పరిశీలన
**సూర్య, జమ్మికుంట**



వచ్చే నెల 11న జరగ నున్న జమ్మికుంట మున్సిపల్ ఎన్నికలలో నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం కొనసాగు తుంది. రెండో రోజున కరీంనగర్ జిల్లా ఎల క్షన్ అబ్జర్వర్ జితేందర్ రెడ్డి, ఎన్నికల వ్యయ పరిశీలకులు మనోహర్ గురువారం జమ్మికుంట నామినేషన్ కేంద్రంను సందర్శించినారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు కల్పించాలని వారికి కావల సిన ధ్రువీకరణ పత్రాలు త్వరగా మంజూరు చేయాలని సూచించారు. కమి షనర్ మహమ్మద్ ఆయాజ్, టిపిఒ శ్రీధర్ పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మ జాతరలో వివేకానంద ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ సేవ
**సూర్య, కరీంనగర్ టౌన్**

స్థానిక వివేకానంద డిగ్రీ, పీజీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ నగునూ రులోని సమ్మక్క సారలమ్మ గద్దెల దగ్గర సహాయంగా తమ సేవలను అందిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి హెచ్ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మా ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ రేకుర్తి నగునూర్, చుట్టుపక్కల గ్రామాల్లో ఉన్నటువంటి సమ్మక్క సారక్కల గద్దెల దగ్గర సేవా కార్యక్రమాలు చేయడం ఆనవాయితీగా వస్తుం ది అందులో భాగంగా ఈ సంవత్సరం నగునూరులోని అమ్మవారి దగ్గర మా ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ తమ సేవ దృక్పత్తాన్ని చాటుతున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ సి.ఎస్ శ్రీనివాస్,ఏసిఓ బి.సంపత్ కుమార్, ఏవో బి శ్రవణ్ కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు ధనపురి సాగర్, బైరశి మహేష్, నాంపల్లి శ్రీనివాస్, వాలంటీర్స్ పాల్గొన్నారు.




## బాలసదనం, రక్తసంబంధీకుల నుండి పిల్లల దత్తత
**- ఉత్తర్వులు అందజేసిన కలెక్టర్**



**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ బాలసదనంలో ఆశ్రయం పొందుతున్న ఏడు సంవత్సరాల బాలి కను హైదరాబాద్‌కు చెందిన పిల్లల్ని దంపతులు దత్తత తీసుకున్నారు. కరీం నగర్ అర్బన్ పరిధిలోని గోపాల్ పూర్‌కు చెందిన పిల్లలు లేని దంపతులు వారి సమీప బంధువుల నుండి 13 సంవత్సరాల బాబును దత్తత తీసుకు న్నారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చేతులమీదుగా ఈ దత్తత కార్యక్రమం కలెక్టరేట్లో జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలు లేని దంపతులు చట్టబద్ధమైన దత్తత తీసుకోవాలని అన్నారు. రక్త సంబంధీకుల నుండి దత్తత తీసుకోవాలనుకునే వారు, బాల సదనాల నుండి దత్తత కోరు కునేవారు జిల్లా పరిషత్‌లోని జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో సంప్ర దించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఎం సరస్వతి, జిల్లా బాలల పరిరక్షణ అధికారి దుర్గాడ పర్వీన్, సిడబ్ల్యూసి మెం బర్లు కళింగ శేఖర్, విజయ్ కుమార్, ఎల్.పి.ఓ రాజు, మిషన్ వాత్సల్య సిబ్బంది తిరుపతి, సాధినేని రమేష్, కవిత, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## సమ్మక్కకు మొక్కులు చెల్లించుకున్న మండల తహసీల్దార్
**సూర్య, గంగాధర**



సమ్మక్క సారలమ్మ మహా జాతర సందర్భంగా గంగా ధర మండలంలోని మధు ర నగర్‌లోని సమ్మక్క సారలమ్మ గద్దెలను గంగా ధర మండల తహసీల్దార్ అంబటి రజిత, మండల అభివృద్ధి అధికారి దమ్మని రాము దర్శించుకొని మొక్కులు చెల్లించుకు న్నారు. భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాట్లు చేయించారు. ఈ కార్యక్రమం లో గంగాధర ఎస్సై వంశీకృష్ణ పాల్గొన్నారు.

## ఉచిత అన్నప్రసాద వితరణ కార్యక్రమం
**సూర్య, కరీంనగర్**



లయన్స్ ఇంటర్నేషనల్ జిల్లా 320+ ఆధ్వర్యంలో మీల్స్ ఆన్ వీల్స్ ద్వారా లయన్ సింగిరెడ్డి ప్రభాకర్ రెడ్డి- కవిత 25వ పెళ్లి రోజు సందర్భంగా కరీంనగర్ 1 డిపో TGSRTC ప్రాంగణంలో 200 మంది పైగా హైదరాబాద్ డిపో ల నుండి వచ్చిన, కండక్టర్, డ్రైవర్స్‌కి ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ చేయడము జరిగినది. సాయంత్రం, రోహన్ ఫెర్టిలిటీ (ivf) సెంటర్ ఆధ్వర్యంలో భోజన పాకెట్స్ ఇవ్వడం జరిగింది. ఈ కార్య క్రమంలో కరీంనగర్ 1 డిపో మేనేజర్ ఐ.విజయ మాధురి,రోహన్ ఫెర్టిలిటీ సెంటర్ మేనేజర్ రమేష్, లయన్ సింగిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, లయన్ మడ్డి సమ్మయ్య, లైన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ చిట్స్ లయన్ ఆరికొంతం రవీందర్ రెడ్డి అధ్యక్షులు బాలాజీ నగర్, లయన్ జిల్లా కృష్ణ కార్యదర్శి, మానేరు లయన్ పాత కిరణ్ కుమార్ అధ్యక్షులు, లయన్ ప్రభాకర్ రెడ్డి కార్యదర్శి, లయన్ నాగ శేషు కోశాధికారి పాల్గొన్నారు.

## సమ్మక్క - సారలమ్మకు ఎత్తు బంగారం
**- మొక్కు చెల్లించిన మంత్రి పొన్నం ప్రభాకర్**

**సూర్య, శంకరపట్నం**



తెలంగాణ వనదేవతలైన సమ్మక్క - సారలమ్మలకు గురువారం రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఎత్తు బంగారం మొక్కు చెల్లించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శంకరపట్నం మండలం కేశవ పట్నంలోని సమ్మక్క-సారలమ్మ జాతర గద్దెల వద్ద మంత్రి కాలినడకన చేరుకొని అమ్మవార్లకు మొక్కు సమర్పించారు. అనంతరం గద్దెల వద్ద ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమం లో తహశీల్దార్ సురేఖ, ఎంపిడివో కృష్ణ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బసవయ్య గౌడ్, మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ ఉప సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు గోట్టె మధు, జాతర నిర్వహణ కమిటీ చైర్మన్ గుర్రం స్వామి, కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, భక్తు లు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మేడారంలో కొనసాగుతున్న వైద్య శిబిరం
**సూర్య, కరీంనగర్**



మేడారం మహాజాతరలో విధినిర్వహణలో ఉన్న ఆర్టీసీ సిబ్బందికి మహా ప్రయాణ ప్రాంగణంలో ఉన్న ప్రయాణికులకు వైద్య సేవలు అందించే దుకు 25/1/26 నుండి 31/1/26 వరకు ప్రత్యేక వైద్య శిబిరాలు తాడ్వా యిలో ఒకటి... మేడారం జాతర పాయింట్ లో ఒకటి సీనియర్ మెడికల్ ఆఫీసర్-డా.ఎ వి.గిరిసింహారావు ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్నాయి. రోజుకి 100 నుండి 200 మందికి వైద్య సేవలు అందిస్తున్నారు. 20 మంది పారామెడికల్ సిబ్బంది 4 అంబులెన్సులతో నిరంతరాయంగా సేవలు అందిస్తున్నారు.

## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులకు సిల్వర్ జోన్ ఇంగ్లీష్ ఒలంపియాడ్‌లో బంగారు పతకాలు
**సూర్య, కరీంనగర్**



కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులు సిల్వర్ జోన్ ఫౌండేషన్ నిర్వహించిన అంతర్జాతీయ స్థాయి ఇంగ్లీష్ ఒలంపి యాడ్‌లో అత్యధిక బంగా రు పతకాలు సాధించారు. ఈ సందర్భంగా నిర్వహించిన అభినందన సభలో సంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, ఇంగ్లీష్ భాషపై పట్టు ఉంటే ఉపాధి అవకాశాలు విస్తరిస్తాయని అన్నారు. ఈ పోటీల్లో వి. వేదవిహార్ (4వ తరగతి), కె. సుకృత (5వ), బి. తన్మయి (7వ), టీ. అమితా విక్రం (9వ) తదితరులు బంగారు పతకాలు సాధించారు. విజేత లకు పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందించారు.

## శాలివాహన కుమ్మర సేవా సంఘం రేకుర్తి డైరీ ఆవిష్కరణ
**సూర్య, కరీంనగర్**



శాలివాహన కుమ్మర సేవా సంఘం రేకుర్తి డైరీని కేంద్ర సహాయ మంత్రి బండి సంజ య్ చేతులమీదుగా ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్ర మంలో సంఘ అధ్యక్షులు నాంపెల్లి గట్టయ్య, గౌరవ సలహాదారులు కోరేపు సత్యనారాయణ, ఉపాధ్యక్షులు వంగపల్లి తిరుపతి, నాంపెల్లి కిరణ్ కుమార్, కోశాధికారి తాళ్లపల్లి కమలాకర్, సహాయకార్యదర్శులు విలాసాగరం తిరు పతి, ఎనగంటి మల్లయ్య, మీడియా ప్రతినిధులు నాంపెల్లి శంకర్, గంగా ధర కన్నయ్య, వృత్తి విభాగం అధ్యక్షుడు వీణవంక సంతోష్, కార్యవర్గ సభ్యులు వంగపల్లి సత్యం, వంగపల్లి అశోక్ పాల్గొన్నారు.

## కలెక్టర్ పమేలా సత్పతిని కలిసిన డీఆర్వో
**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**



పదోన్నతిపై ఐఎఎస్ హోదా పొందిన కరీం నగర్ జిల్లా రెవెన్యూ అధికారి బి.వెంకటే శ్వర్లు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిని మర్యా ద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ డీఆర్వోకు శుభాకాంక్షలు తెలిపారు.

# సజావుగా నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ

## - ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్

## - సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయంలో నామినేషన్ కేంద్రంలో పరిశీలన

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ సజావుగా సాగుతుందని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయిన నేపథ్యంలో సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ గురువారం పరిశీలించారు. ముందుగా నామినేషన్ కేంద్రాల్లో ఓటర్ జాబితా, రిజర్వేషన్ జాబితా, నో డ్యూ సర్టిఫికెట్, హెల్ప్ డెస్క్, అభ్యర్థుల కోసం చేసిన ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలు, నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని, ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన జరగకుండా పర్యవేక్షణ జరపాలని అధికారులకు



ఆదేశించారు. నామినేషన్ దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. కులం ధృవీకరణ పత్రాల మంజూరులో ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని సిరిసిల్ల తహసీల్దార్‌కు ఆదేశించారు. ఈ నెల 30 వ తేదీ వరకు ఉదయం 10.30 గంటల నుంచి 05.00 గంటల వరకు నామినేషన్లు స్వీకరించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని వెల్లడించారు. నామినేషన్ కేంద్రంలోకి అభ్యర్థితో పాటు ఇద్దరికి మాత్రమే అనుమతి ఉంటుందని స్పష్టం చేశారు. నామినేషన్ కేంద్రం వద్ద 100 మీటర్ల వరకు రెండు వాహనాలకు అనుమతి ఉంటుందని తెలిపారు. సిరిసిల్లలో 39 వార్డులకు సంబంధించి.. 13 మంది ఆర్ఓలు, 13 మంది ఏఆర్ఓలను రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా నియమించామని తెలిపారు. ఎస్-ఎస్టీ, ఎఫ్ఎస్టీ టీం లను నియమించామని వివరించారు. ఎన్నికల సిబ్బందికి శిక్షణ ఇచ్చామని వెల్లడించారు. పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల సంఘం నిబంధనల మేరకు నూతన బ్యాంకు ఖాతా, అఫిడవిట్, బలపరిచే వారి వివరాలు, మిగతా పత్రాలు సమర్పించాలని సూచించారు. జనరల్ అభ్యర్థులకు ఎన్నికల డిపాజిట్ రూ. 2500, ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులకు రూ. 1250 ఉందని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ వెల్లడించారు. కార్యక్రమంలో ఎన్నికల అధికారులు, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, డీఈఓ జగన్ మోహన్ రెడ్డి, తహసీల్దార్ మహేష్ కుమార్, మీర్జా ఫసహత్ అలీ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తి మృతికి కారణం అయిన లారీ డ్రైవర్ కు 10 నెలల జైలు శిక్ష.

**సూర్య జగిత్యాల**



రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతికి కారణమైన కేసులో లారీ డ్రైవర్ కు 10 నెలల జైలు శిక్ష విధిస్తూ కోరుట్ల జే ఎం ఎఫ్ సి ఎన్. అరుణ్ కుమార్ తీర్పునిచ్చారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం తక్కళ్ళపల్లి గ్రామానికి చెందిన మోత్కూరి నర్సగౌడ్ అనే వ్యక్తి తన స్వంత ద్విచక్ర వాహనం హీరో హోండా ప్యాషన్ ప్లస్ బైక్ పై కోరుట్లకు వెళ్లి తిరిగి వస్తుండగా, తక్కళ్ళపల్లి క్రాసింగ్ వద్ద ఉన్న కావేరి గార్డెన్ సమీపంలో జగిత్యాల నుంచి కోరుట్ల వైపు వెళ్తున్న వడ్ల లోడు లారీను డ్రైవర్ లక్ష్మణ్ అతి వేగంగా, అజాగ్రత్తగా నడుపుతూ మలుపు వద్ద అకస్మాత్తుగా బ్రేక్ వేయడంతో, వెనుక నుంచి వచ్చిన ద్విచక్ర వాహనం లారీ వెనుక భాగాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నర్సగౌడ్‌కు తలకు, కుడి భుజానికి తీవ్ర రక్త గాయాలు కాగా బాధితుడిని మొదటగా కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, పరిస్థితి విషమించడంతో జగిత్యాల ఏరియా ఆసుపత్రికి తరలించే క్రమంలో మార్గమధ్యలో మృతి చెందాడు. ఈ కేసులో విచారణ పూర్తి చేసిన అనంతరం, న్యాయమూర్తి ఎన్. అరుణ్ కుమార్ నిజామాబాద్ కి చెందినలారీ డ్రైవర్ గండ్ల లక్ష్మణ్ కి 10 నెలల జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారు.

## అభివృద్ధి మంత్రంతో అధికార పార్టీ..

# ఉనికి కోసం ప్రతిపక్షాల పాట్లు...

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో పట్టణాల్లో సందడి వాతావరణం నెలకొంది. అభ్యర్థుల ప్రచారాలతో గల్లీలు హోరెత్తుతున్నాయి. అధికార ప్రతిపక్ష పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు తమ అనుచర ఘనంతో ఇంటింటా తిరుగుతూ తనకే ఓటు వేయాలంటూ ఆప్యాయత అనురాగాలను ఒలకబోస్తూ ఓట్లను అభ్యర్థిస్తున్నారు. అయితే అధికార పార్టీ అభ్యర్థులు మాత్రం ప్రచారంలో అందరికంటే ముందున్నారు. ప్రభుత్వ అభివృద్ధి పథకాలను, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ దూసుకుపోతున్నారు. ఇప్పటికే టికెట్లు ఖరారు కావడంతో క్షేత్రస్థాయిలో పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు. మరోవైపు ప్రతిపక్ష పార్టీల పరిస్థితి భిన్నంగా ఉంది. అధికార పార్టీని ఢీకొట్టే బలమైన అభ్యర్థులను వెతకడంలోనే ఆ పార్టీలు ఇంకా సతమతమవుతున్నాయి. కొన్ని వార్డుల్లో ఆశావహులు లేకపోవడం, ఉన్నవారూ పోటీకి వెనకాడుతుండటంతో అభ్యర్థుల ఎంపిక ప్రతిపక్షాలకు సవాలుగా మారింది. మొత్తానికి, నామినేషన్ల పర్వం మొదలు కావడంతో మున్సిపల్ ఎన్నికల రాజకీయం రసవత్తరంగా మారింది. అధికార పార్టీ తమ పట్టు నిలుపుకోవాలని చూస్తుంటే, ప్రతిపక్షాలు ఎలాగైనా ఉనికి చాటుకోవాలని ప్రయత్నిస్తున్నాయి. నామినేషన్ల పర్వం ముగిసిన తర్వాతే ఎన్నికల ముఖచిత్రంపై పూర్తి స్పష్టత రానుంది. ఏ వార్డులో త్రిముఖ పోరు ఉంటుంది? ఎక్కడ ద్విముఖ పోటీ నెలకొంటుంది? అనేది తేలాల్సి ఉంది. అధికారాన్ని నిలబెట్టుకోవాలని ఒకరు.. ఉనికి చాటుకోవాలని మరొకరు సాగిస్తున్న ఈ పోరులో అంతిమ తీర్పు ఎవరిదో తెలియాలంటే మరికొద్ది రోజులు వేచి చూడాల్సిందే!




**- బల్దియా ఖజానాకు భారీగా కాసుల పంట..**

మున్సిపల్ ఎన్నికల నగారా మోగడం తో బల్దియా కార్యాలయాలు ఆశావహులతో కిటకిటలాడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎన్నికలలో పోటీ చేయాలని భావించే వారికి కీలక అలర్ట్ జారీ చేశారు అధికారులు. అభ్యర్థులు వారిని ప్రతిపాదించేవారు ఇంటి పన్ను, నల్ల బిల్లు, ఇతర బకాయిలు ఉండకూడదని ఖచ్చితమైన నిబంధన విధించడంతో బల్దియా ఖజానాకు భారీగా కాసులపంట వచ్చి చేరుతుంది. నామినేషన్ దాఖలు చేసే సమయంలో ఆస్తి పన్ను, నీటి బిల్లు బకాయిలు లేవని ధృవీకరించే 'నో డ్యూస్ సర్టిఫికేట్' సమర్పించడం తప్పనిసరి చేశారు. ఇది లేని పక్షంలో నామినేషన్లను తిరస్కరిస్తామని అధికారులు స్పష్టం చేయడంతో అభ్యర్థులు కార్యాలయాలకు క్యూ కడుతున్నారు. క్లియరెన్స్ పత్రాల (చీశీ ఐబవం) జారీ కోసం ఒక్కో అభ్యర్థి నుంచి జిల్లాలో ఉన్న మూడు మున్సిపాలిటీలలో 500 రూ.. చొప్పున, కార్పొరేషన్ లో 3000 వరకు వసూలు చేస్తున్నారు. దీంతో ఈ నామినేషన్లు ప్రారంభమైన రెండు రోజులలో రామగుండం కార్పొరేషన్ లో దాదాపుగా 26 లక్షలు, పెద్దపెల్లి మున్సిపాలిటీ లో 10 లక్షలు, సుల్తానాబాద్ మున్సిపాలిటీ లో 6 లక్షలు, మంథని మున్సిపాలిటీలో 4 లక్షలు, వసులు కాగా ఇంకా చివరి రోజైనా శుక్రవారం ఎంత మేరకు బకాయిలు వసూలు అవుతాయో వేచి చూడాలి. నిబంధనల సాకుతో ఆదాయాన్ని పెంచుకోవడానికి బల్దియాకు ఇది ఒక మంచి అవకాశంగా మారింది. ఎన్నికల పుణ్యమా అని ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న బకాయిలు వసూల్ అవుతుండటంతో బల్దియా అధికారులు సైతం హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# "ఏడడుగులబంధం" నుండి "ఏడుపదులు" దాటే దాకా..

### "భర్త మరణం" తట్టుకో"లేక".."భార్య అనంత లోకాలకు...

### - "నీవెక్కడుంటే" "నేనక్కడే ఉంటా".. - ఏడడుగుల బంధం నుండి పరలోకానికి వెళ్లే దాకా...

### - ఆరిపోయినఅన్యోన్యమైన వృద్ధుల దాంపత్య జీవితం.. - కోరుట్లపల్లిలో నెలకొన్న విషాదం...

**సూర్య రామడుగు.**

ఏడు అడుగుల బంధం నుండి పర లోకానికి వెళ్లే దాకా ఆ దాంపత్య జీవితం అన్యోన్యంగా కొనసాగింది..80 సంవత్సరాలకు పైబడి ప్రేమానురాగాలతో దాంపత్య జీవితం అన్యోన్యంగా కొనసాగింది. భర్త మృతి చెందిన కొద్దిగంటలలోపే భార్య మృతి చెందిన ఘటన ఆ కుటుంబం గ్రామంలో విషాద నెలకొంది. మరి వివరాల్లోకి వెళితే కరీంనగర్ జిల్లా రామడుగు మండలం కోరుటపల్లి గ్రామానికి చెందిన మేకల సురేందర్ రెడ్డి బుధవారం నాలుగు గంటల ప్రాంతంలో అనారోగ్యంతో మృతి చెందారు. భర్త మరణ వార్త విని గ్రామ ప్రజలతో పాటు కన్నీరు మున్నీరు పెట్టి దహన సంస్కారాలు చేసి ఇంటికి వచ్చిన కొద్దిసేపటి తర్వాత మృతుడి భార్య మణెమ్మ మరణం కన్నీటి పర్యంతమైంది. దీంతో ఆ కుటుంబంతోపాటు గ్రామం శోకసముద్రంలో మునిగి తేలింది.. సుఖసంతోషాలతో 80 ఏళ్లకు పైగా అన్యోన్యంగా గడిపిన ఆ వృద్ధుల జీవితం జన్మనిచ్చిన బిడ్డలకు ఒక దిశా నిర్దేశాన్ని చూపించి జీవితంలో ఇక బతకడం చాలు అని చెబుతూనే భర్త సుందర్ రెడ్డి మృతి చెందడంతో భార్య మన్నెమ్మ ఏడు అడుగుల బంధం కలిసినప్పటినుండి జీవితంలో అడుగులో అడుగై పాలు నీళ్లలా కలిసి జీవించిన మన జీవితం ఇక చాలు అంటూ నీవెక్కడుంటే నేనక్కడుంటా మృతురాలి భార్య మణెమ్మ గంటల వ్యవధిలోనే భర్త మృతిని తట్టుకోలేక మృతి చెందింది. ఈ వృద్ధ దంపతులకు




ఇద్దరు కుమారులు కాగా పెద్ద కుమారుడు పోలీస్ శాఖలో ఏఎస్ఐగా చిన్న కుమారుడు భారతీయ జనతా పార్టీ తనదైన శైలిలో చురుకుగా పనిచేస్తున్నారు. ఈ అన్యోన్య వృద్ధ దంపతుల మరణం కొద్ది గంటల లోపే ఇద్దరు మృతి చెందడం గ్రామంలో కుటుంబంలో విషాదం నెలకొంది. ఏడడుగుల బంధం నుండి ఏడు పదులు దాటి ఆఖరి మజిలీ వరకు కలిసి అనంత లోకాలకు పోవడం వీరి అన్యోన్య దాంపత్య జీవితానికి ఈ ఘటనఅద్దం పడుతుంది.. మరి ఇలాంటి అన్యోన్య దాంపత్య జీవితం నేటి యువ జంటలకు మార్గదర్శనం కావాలని కోరుకుందాం.

# నాకు ఎమ్మెల్యే పదవి కంటే డాక్టర్ వృత్తే సంతృప్తి నిచ్చింది

## - జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**సూర్య, రాయికల్**

నాకు ఎమ్మెల్యే పదవి కంటే డాక్టర్ వృత్తే సంతృప్తి నిచ్చిందని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. రాయికల్ పట్టణంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానాన్ని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ సందర్శించి, ప్రత్యేక పూజలు చేసారు. ఈ సందర్భంగా కళ్యాణ మండపం,పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చేసారు. అనంతరం ఆలయ సమీపంలోని విశ్వశాంతి ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ మచ్చ గంగాధర్ ఆధ్వర్యం లో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పదవ తరగతి విద్యార్థినీ విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులు ఎమ్మెల్యే ని రకరకాల ప్రశ్నలతో వారి బాల్యాన్ని,విద్యాభ్యాసాన్ని గుర్తు చేసారు. ఎమ్మెల్యే విద్యాభ్యాసం,వారు డాక్టర్ వృత్తిని చేపట్టడంలో ఎదుర్కొన్న విశేషాలను విద్యార్థులు



అడగగా ఎమ్మెల్యే ఎంతో ఓపికతో వారికి సమాధానాలు తెలిపినట్లు ప్రిన్సిపాల్ గంగాధర్ తెలిపారు. అలాగే ప్రస్తుత రోజుల్లో మీరు ఉన్నటువంటి రాజకీయ జీవితం,మీ యొక్క డాక్టర్ వృత్తి ఇందులో మీకు ఏది చాలా సంతృప్తిని ఇస్తుంది అని పిల్లలు అడగగా ఎమ్మెల్యే నాకు డాక్టర్ వృత్తి చాలా సంతృప్తిని ఇస్తుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు మచ్చ లలిత,విద్యాన్వేష్, ఉపాధ్యాయులు మహేష్,సంజన,రజిత,వెంకటేష్ స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

# ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు అప్రమత్తంగా ఉండాలి

## - ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున 50 వేల లోపు నగదు మాత్రమే అనుమతి

## - జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



గురువారం రోజున కలెక్టరేట్ ఆడిటోరియంలో ఎన్నికల విధులకు సంబంధించి ఫ్లయింగ్ స్కాడ్, ఎస్.ఎస్.టి,ఎఫ్.ఎస్.టి, జోనల్ అధికారులు అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్‌లతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ మాట్లాడుతూ ఎన్నికల నియమావళి ప్రకారం గ్రామ ప్రజలు 50 వేల లోపు నగదు మాత్రమే అనుమతి ఉన్నదని, 50 వేలకు పైబడి ఉన్న నగదు కు సంబంధిత పత్రాలు చూపించాల్సి ఉంటుందని తెలిపారు. ఎన్నికల సమయంలో ఎవరు ఏమి చేయాలి, ఏమి చేయకూడదు, స్పెషల్ టీమ్‌ల పాత్ర ఎలా ఉంటుందనే విషయాలపై వివరించారు. ఎన్నికలు నిష్పాక్షికంగా నిర్వహించడంలో ఈ బృందాల పాత్ర కీలకంగా ఉంటుందన్నారు. జోనల్ అధికారులకు మేజిస్ట్రేట్ పవర్ అధికారాలు ఉంటాయని, వారికి వచ్చే సమాచారం, పౌరులు చేసే ఫిర్యాదుల ఆధారంగా వీరి కార్యాచరణ ఉండాలని తెలిపారు. ఎన్నికల సందర్భంగా ఆయా పార్టీల నాయకులు పెట్టే ప్రలోభాలు, ఇచ్చే బహుమతులు, పంచే డబ్బులు, మద్యం వంటి వాటిపై కూడా ఈ ప్రత్యేక ఫ్లయింగ్ స్కాడ్ బృందాలు దృష్టిసారించాలని సూచించారు. రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల పోలింగ్ కేంద్రాలు, బూత్‌లు, ఎన్నికల ఏర్పాట్లు, ప్రక్రియను వీరు పరిశీలిస్తారని, అవసరమైతే స్థానిక అధికారులకు సలహాలు, సూచనలు, ఆదేశాలు ఇస్తారని పేర్కొన్నారు. ఫ్లయింగ్ స్కాడ్‌ల విధి నిర్వహణ ఎప్పటికప్పుడు కెమెరాలో రికార్డు అవుతుందని, ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నుంచి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులోకి వచ్చిందని ఎం.సి.సి లోజోనల్ అధికారులు, ఎఫ్.ఎస్.టి, ఎస్.ఎస్.టిలు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లఘించిన వారిపై తీసుకున్న చర్యలపై రోజువారీ నివేదిక అందించేలా సిబ్బందికి సూచనలు చేశారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు అప్రమత్తంగా ఉండాలని, వారిని జి.పి.ఎస్ ట్రాక్ సిస్టం ద్వారా నిరంతరాయంగా పరిశీలిస్తామని తెలిపారు. ఎటువంటి సంఘటనలు జరిగినా సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షిస్తామని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో ఎన్నికల నిర్వహణలో భాగంగా మద్యం, లిక్కర్ తదితర వస్తువులు పట్టుబడ్డ సమయంలో ఫ్లయింగ్ స్క్వాడ్, సర్వేలెన్స్ వీడియో రికార్డ్ తప్పనిసరిగా చేయాలి తెలిపారు. రాజకీయ పార్టీల మీటింగ్స్, బ్యానర్లు మొదలైన సామాగ్రిపై వీడియో సర్వేలెన్స్ టీమ్‌లు రికార్డు చేయాలని తెలిపారు. ఫ్లయింగ్ స్కాడ్ టీమ్ లు సీజ్ చేసిన నగదును పోలీసులకు సమర్పించాలని, ఎఫ్.ఐ.ఆర్ నమోదు కాని నగదును డిస్ట్రిక్ట్ గ్రీవెన్స్ సెల్‌కు సమర్పించాలని తెలిపారు. కలెక్టరేట్ లో 24/7 పని చేసే కంట్రోల్ రూమ్ అందుబాటులో ఉందని అలాగే ఎలాంటి సమస్యలు ఎదురైనా కంట్రోల్ రూమ్ నెంబర్ 9666 234383 ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్, ఎక్స్పెండీచర్ అబ్జర్వర్ డి. శ్రీనివాస్,జిల్లా నోడల్ అధికారులు మనోజ్ కుమార్, వి. భాస్కర్, పి. నరేష్, రవి కుమార్, శ్రీనివాస్ గౌడ్, జిల్లా ఎన్నికల విభాగం, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ స్వరాజ్యాన్ని బలోపేతం చేయడం కోసమే వి.బి.జి రామ్ చట్టం

## - బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి

**సూర్య - మానకొండూర్**



ఉపాధి హామీ పథకంలో విప్లవాత్మక మార్పులు తెస్తూ, కూలీల సంక్షేమమే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'వికసిత భారత్ గ్యారెంటీ వి.బి.జి బిరామ్ జీ - 2025' చట్టాన్ని కాంగ్రెస్ వ్యతిరేకించడం దారుణమని, పని దినాల పెంపే లక్ష్యంగా, గ్రామ స్వరాజ్యం బలోపేతమే లక్ష్యంగా తీసుకువచ్చిన వి.బి.జి రామ్ చట్టంపై కాంగ్రెస్ అనవసర రాద్ధాంతం చేస్తుందని బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డిఆరోపించారు. కరీంనగర్ జిల్లా మానకొండూరు మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు కందిరాజు రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడారు. కేవలం వి.బి.జి రామ్ చట్టంలో 'రామ్' అనే పేరున్నందుకే కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించడం ఆ పార్టీ దివాళాకోరుతనానికి నిదర్శనమని బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. వి.బి.జి రామ్ చట్టంపై బుధవారం రోజున మానకొండూరులో తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ చేసిన వ్యాఖ్యలను బిజెపి జిల్లా పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వి ప్రధానంగా వి.బి.జి రామ్ చట్టంపై కూలీలకు ఏటా 125 రోజుల పని కల్పించే చట్టబద్ధమైన గ్యారెంటీ, పనిచేసిన 15 రోజుల్లోపే నేరుగా ఖాతాల్లోకి వేతనాల జమ, దేశవ్యాప్తంగా ఉపాధి హామీ బడ్జెట్‌ను రూ. 86 వేల కోట్ల నుంచి రూ. 1.50 లక్షల కోట్లకు పెంచడం జరిగిందని తెలిపారు.చట్టం వల్ల తెలంగాణకు అదనంగా రూ. 346 కోట్ల నిధులను కేటాయించి ఉపాధి కూలీలకు కేంద్రం అండగా నిలబడిందని ఆయన పేర్కొన్నారు. డిజిటల్ హాజరు ద్వారా అవినీతికి తావులేకుండా అర్హులైన కూలీలకు సరైన వేతనం అందుతుందని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 2004 నుంచి 2014 వరకు కేవలం 1,89 వేల కోట్ల రూపాయలు ఉపాధి పనికి కేటా యిస్తే నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం 2014 నుంచి 2024 వరకు 8 లక్షల కోట్ల రూపాయలు కేటాయించిందనే విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకట్ రెడ్డి, రంగు భాస్కరాచారి, వి బి జి రామ్ జి జిల్లా కన్వీనర్ కరివేద మహిపాల్ రెడ్డీ, నాయకు లు అప్పని తిరుపతి,రాపాక ప్రవీణ్,కత్తి ప్రభాకర్ గౌడ్,మియపురం లక్ష్మణచారి, సోన్నకుల శ్రీని వాస్, బొగ్గుల రమేష్,వార్డు సభ్యులు భాషబోయి న ప్రదీప్ యాదవ్, మార్కొండ రమేష్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

**సూర్య గంగాధర**




రోడ్డుపై ప్రయాణించే ప్రతి ఒక్కరు భద్రతపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని గంగాధర ఎస్సై వంశీకృష్ణ అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా గర్శకుర్తిలో సరస్వతి హైస్కూల్ విద్యార్థినీ,విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి రోడ్డు భద్రత పై అవగాహన కల్పించారు. హెల్మెట్ లేనిది వాహనం నడపరాదన్నారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మిట్టపెల్లి రాజశేఖర్,ప్రిన్సిపాల్ మిట్టపల్లి మాధవి, ఉపాధ్యాయులు, పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# పలువురు బిఆర్ఎస్‌లో చేరిక

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన నాయకులు, ఇతరులు గురువారం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. త్వరలో జరిగే మున్సిపల్ ఎన్నికల్లో హుజురాబాద్ తో పాటు జమ్మికుంట చైర్మన్ స్థానాన్ని గులాబీ నాయకులు గెలుచుకుంటారని అన్నారు. పార్టీలో చేరిన వారిలో తలకొక్కుల శ్యామల, హరి ప్రసాద్, బూర్గుల సంపత్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పోరెడ్డి శంతన్ రెడ్డి, చందా గాంధీ తదితరులు పాల్గొన్నారు.



# మండలంలో సి ఎం కప్ పోటీలు ప్రారంబించిన ఏంఇఓ

**సూర్య మల్యాల**



తాటిపల్లి గురుకుల పాఠశాలలో మండల స్థాయి సి ఎం కప్ బాలికల పోటీలను గురువారం ఏంఇఓ జయ సింహ రావు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మానస ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఇఓ మాట్లాడుతూ క్రీడల ద్వారా మానసిక ఆరోగ్యశీ,శారీరక దృఢత్వం పెంపొందుతుందని రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యం ఇస్తుందని దానిలో భాగంగా క్రీడలను నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఇటిలు విశ్వ ప్రసాద్, అంజయ్య, బాబా లక్ష్మీ,గంగా సాగర్,శేఖర్, మధులిక,అనిల్, నవీన్,శ్రావణిలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్‌లో 78 నామినేషన్లు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ మున్సిపాలిటీకి జరుగుతున్న రెండవ సాధారణ ఎన్నికల్లో రెండవ రోజున 78 నామినేషన్లు దాఖలయ్యాయని హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ ముసబ్ అహ్మద్ అన్నారు. మొదటిరోజు 15 నామినేషన్లు రాగా రెండవ రోజు 78 నామినేషన్లు మొత్తం 93 నామినేషన్లు దాఖలు అయ్యాయని ఆయన అన్నారు.కాగా వీటిలో కాంగ్రెస్ 29,బిఆర్ఎస్ 27, బిజెపి 23, బిఎస్పి 1, స్వతంత్ర అభ్యర్థులు పది నామినేషన్లను దాఖలు చేసినట్లు ఆయన తెలిపారు.

# పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే సత్యనారాయణ

**సూర్య, శంకరపట్నం**



శంకరపట్నం మండలం కొత్తగట్టు గ్రామంలోని శ్రీ మత్స్య గిరీంద్ర స్వామి దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి కళ్యాణ మహోత్సవానికి గురువారం మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశంతో కలిసి స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు మంగళశాసనాలు, ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా జీవించాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. ప్రజలతో పాటు రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. మహోత్సవ ఏర్పాట్లలో ఆలయాన్ని శోభాయమానంగా తీర్చిదిద్దడంతో పాటు భక్తులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించిన పాలకవర్గాన్ని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కోరం రాజిరెడ్డి, పిసిసి సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, టెంపుల్ మాజీ చైర్మన్ ఉప్పుగళ్ల మల్లారెడ్డి, పాలకవర్గ సభ్యులు, వివిధ గ్రామాల సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కళ్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

# జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో రెడ్ క్రాస్ రక్తదాన శిబిరం

**సూర్య, సెంటినరీ కాలనీ**



జేఎన్‌టీయూ మంథని ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో గురువారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మరియు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ రక్తదాన శిబిరంలో కళాశాల ప్రిన్సిపాల్ బి.విష్ణు వర్ధన్ మాట్లాడుతూ రక్తదానం ద్వారా అనేక ప్రాణాలను కాపాడవచ్చని, ముఖ్యంగా అత్యవసర వైద్య అవసరాలకు రక్త నిల్వలు ఎంతో అవసరమని, ప్రతి ఆరోగ్యవంతుడు రక్తదానం చేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమాన్ని విజయవం తంగా నిర్వహించిన రెడ్ క్రాస్ సిబ్బందిని కళాశాల యాజమాన్యం అభినందించింది. వైస్ ప్రిన్సిపాల్ ఎం.ఉదయ్ కుమార్ మాట్లాడుతూ రక్తదానం మహాదానమని, సమాజ హితానికి ప్రతి ఒక్కరు ఇలాంటి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ సమన్వయ కర్తలు కదాసి సదానందం, ఇందారం మహేంద్ర, గూడ శ్రీధర్, పట్టం కావ్య, ఇందారం అరుణ్, సుమతి, పి. తిరుపతి, ఫిజికల్ డైరెక్టర్ కృష్ణ రెడ్డి, విద్యార్థి వాలంటరీలు పాల్గొన్నారు.

# అష్టాంగ యోగ స్థిరమైన జీవనానికి ఆధ్యాత్మిక మార్గం

### - యోగాతో చింతలేని ఆరోగ్య యోగం - శ్రీకృష్ణ అష్టాంగ యోగ గురువు శ్రీ కోటి కళింగరాజు

**సూర్య, జూలపల్లి**

అష్టాంగ యోగ స్థిరమైన జీవనానికి ఆధ్యాత్మిక మార్గమని శ్రీకృష్ణ అష్టాంగ యోగ గురువు శ్రీ కోటి కళింగరాజు అన్నారు.మండల కేంద్రంలో నిర్వహిస్తున్న శ్రీకృష్ణ అష్టాంగ శిక్షణ బుధవారం రాత్రి ముగిసింది. అభ్యాసకులకు 11 రోజులు యోగాసనాలు,ధ్యానస్థితి, తదితర అంశాలను నేర్పించారు. యోగా గురుజీ కళింగ రాజు మాట్లాడుతూ యోగ మానసిక శుద్ధి,శరీర దారుఢ్యం,రోగనిరోధక శక్తి పెంపొందించి, శరీరాన్ని, మనసుని క్రమశిక్షణలో ఉంచుతుందన్నారు.యోగా ఒక జీవన విధానం,యోగా ధ్యాన స్థితికి చేరుకోవడానికి నడిపించే మార్గం,ధ్యానం అనేది ఒకరు తన నిజమైన స్వభావాన్ని గ్రహించే స్థితి.హఠ యోగా, మంత్ర యోగా,కర్మ యోగా,భక్తి యోగా,అష్టాంగ యోగా వంటి వివిధ రకాల యోగాలు ఉండగా అష్టాంగ యోగా అనేది అత్యంత నిర్మాణాత్మకమైన విన్యాస శైలి,అష్టాంగ యోగం అంటే ఎనిమిది (అష్ట) దశలు,అవయవాలు (అంగాలు),సైన



సాంకేతికత,శాస్త్రం తత్వశాస్త్రం ఉపయోగించి సంపూర్ణ ఆరోగ్యం,శ్రేయస్సు అనే భావనను సాధించవచ్చని,అష్టాంగ యోగా సాధన వల్ల కలిగే ప్రయోజనాల్లో శారీరక,మానసిక, భావోద్వేగ,నైతిక స్థాయిలు వ్యక్తిత్వంలోని అన్ని అంశాలలో అభ్యాసకులను మెరుగుపరచడం, ఆధ్యాత్మిక ప్రయాణంలో మనస్సు యొక్క బలాన్ని పెంచుతుంది.మనసు, శరీరం నుండి ఒత్తిడిని తగ్గిస్తుందని పేర్కొన్నారు.భగవద్గీతలోని బోధనల ఆధారంగా శ్రీకృష్ణ అష్టాంగ యోగాను ఆచరించడం ద్వారా పరిపూర్ణతను సాధించవచ్చని ఈ శిక్షణ నిరూపించింది. అనంతరం గురుపూజ నిర్వహించి యోగ అభ్యాసకులు గురువును సన్మానించి ఆశీర్వాదం తీసుకొని ముగింపు సందర్భంగా 22 రకాల ప్రసాదాలు,నైవేద్యాలు స్వీకరించారు.ఫిబ్రవరి 4న మండల కేంద్రంలో రెండవ అభ్యసన శిబిరం మొదలవుతుందని,ప్రజలందరూ వినియోగించుకొని ఆరోగ్యంగా చింత లేకుండా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో యోగా సాధకులు తాటిపెల్లి శ్రీనివాస్,అమరగాని మమత-ప్రదీప్ కుమార్,పురుషోత్తం,పాతకుల అనిల్,ఎలిగేటి శ్రీనివాస్,దండె వెంకటేశం,అందె లలిత-శివ ప్రసాద్,కుమారస్వామి,కనపర్తి ధనలక్ష్మి-రాజేందర్,వైద్య మానస-నరేష్,లక్ష్మణ్,వెంగళ ప్రవంతి-శ్రీనివాస్,పిట్టల జనార్దన్,కోదూరి మధు,మిట్టపల్లి భాస్కర్,ఉప్పుల శ్రీకాంత్,అట్ల ఆంజనేయులు, ప్రసాద్,అశోక్, అలుబోజు రాజేందర్,కైలాస శేఖరయ్య,శ్రవణ్, సుప్పు,పెరుక రవి,వీరేశం,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరిపై వనదేవతల ఆశీర్వాదం ఉండాలి

### - ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వ పాలన
### - పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

**సూర్య, జూలపల్లి**



ప్రజలందరిపై వన దేవతల ఆశీర్వాదం ఉండాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. గురువారం మండల పరిధిలోని తేలుకుంట సమ్మక్క,సారలమ్మలతో పాటు గోవిందరాజు,పడిగిద్ద రాజుల గద్దెల చేరుకుని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలందరిపై వనదేవతలైన సమ్మక్క సారలమ్మ చల్లని చూపు ఉండాలన్నారు. సమ్మక్క సారలమ్మ అమ్మవారిని దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. వనదేవతల ఆశీర్వాదంతో అ సమృద్ధి వర్షాలతో పాడి పంటలతో ప్రజలంతా సుఖ: సంతోషాలతో, ఆయురా రోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు.అలాగే ప్రజా పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా ముందుకు పోవాలని అమ్మవారిని వేడుకున్నానని,పేదల కోసం కొనసాగుతున్న కార్యక్రమాలు దిగ్విజయంగా నిరంతరాయంగా కొనసాగించేలా అమ్మవార్లు చూడాలన్నారు.ఆయన వెంట సమ్మక్క,సారలమ్మ కమిటీ సభ్యులు,సర్పంచులు నాంపల్లి సంపత్ కుమార్, లంక స్వామి, ఉపసర్పంచులు దావు సంపత్ రెడ్డి,తొంటి మధూకర్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొమ్ము పోచాలు, ఈర్ల స్వామి,బొట్ల వెంకటేష్,బండి స్వామి, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి

**సూర్య, ఎండపల్లి**




మండలంలోని రాజారాంపల్లి ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని గురువారం రోజున జగిత్యాల జిల్లా వైద్యాధికారిని డాక్టర్ సుజాత పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన పలు రికార్డులు పాటు ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం పరిధిలో హైపర్ టెన్షన్, డయాబెటిక్, లెప్రసీ,టీబీ,ఎన్ సిడి వివరాలు, అలాగే కుక్క కాటు కోతికాటు వ్యాక్సిన్ ,మందుల గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది.అలాగే రాజారాంపల్లి సమ్మక్క సారక్క జాతరలో ఏర్పాటుచేసిన హెల్త్ కాంప్ ను సందర్శించడం జరిగింది. అనంతరం సిబ్బందికి పలు సూచనలు చేశారు,ఈ కార్యక్రమంలో,మండల వైద్యాధికారి డాక్టర్ పి.లవ కుమార్,డిపిఓ రవీందర్ ,డిపిహెచ్ఎన్ జ్యోతి,సూపర్వైజర్ మనోరమ,పి లావణ్య ఏఎన్ఎం,ఎస్. శ్రీనివాస్ ఎంపిహెచ్ఎ ఎం ఆశావర్కర్లు జమున,సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సమ్మక్క సారలమ్మ జాతర వేడుకలు

### - గద్దెకు చేరిన సమ్మక్క తల్లి

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలంలోని గుండారం గ్రామంలో గల శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లి జాతర గత రెండు రోజులుగా కొనసాగుతుంది. మంగళవారం సారలమ్మ గద్దెకు రాగా బుధవారం సమ్మక్క గద్దెకు కోయ పూజారులు తీసుకు రావడం జరిగింది. తెలంగాణలోనే అతి ముఖ్యమైన జాతరలో శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర అతి ముఖ్యమైనది. సమ్మక్క తల్లి వనం వీడి జనంలోకి రావడం జరిగింది.బుధవారం రోజున సమ్మక్క తల్లిని గుండారం గుట్టపై పులిగుండం వద్ద నుండి చెల్లపెయ్య సమర్పించి డప్పు చప్పుల మధ్య తీసుకురావడం జరిగింది. ఈ జాతరకు గాను భక్తులు కమాన్ పూర్, సెంటినరీ కాలనీ, కలవచర్ల, రొంపి కుంట, రంగాపూర్, తదితర ప్రాంతాల నుంచి తరలివచ్చి అమ్మవారిల వద్ద ప్రత్యేక పూజలను నిర్వహించారు. జాతర ప్రాంగణంలో కుటుంబ సభ్యులతో వచ్చి అమ్మవారిల వద్ద తమ మొక్కులు చెల్లించుకుని ప్రాంగణంలోనే వంటకాలు చేసుకొని సహపంక్తి భోజనాలు చేశారు. అంతకుముందు పోచమ్మ తల్లికి ప్రత్యేకంగా వండిన బోనం ను తీసుకువెళ్లి పోచమ్మ తల్లికి సమర్పించారు. రంగం వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝా, పెద్దపల్లి డిసిపి బి రామ్ రెడ్డి, ఏసిపి మడత రమేష్, ఆదేశాల మేరకు గోదావరిఖని టూ టౌన్ సీఐ నక్క ప్రసాదరావు, ఎస్సై కొట్టే ప్రసాద్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహించారు.

## ఆర్జీ-2లో గ్రూప్-2 ఉద్యోగుల క్వార్టర్స్ కౌన్సిలింగ్

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-2 డివిజన్ 8వ కాలనీ లోని సిఈఆర్ క్లబ్ లో క్వార్టర్ కౌన్సిలింగ్ నిర్వహించారు. టి-2, టి-1, షిర్కే క్వార్టర్స్ లో గల ఖాళీ క్వార్టర్స్ లను ఆర్ జి 3 లోని గ్రూప్-2 ఉద్యోగులైన ఎవల్ పి, ఓసీపీ-2 లో పనిచేసే వారికి క్వార్టర్ కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కౌన్సిలింగ్ కు 55 దరఖాస్తులు రాగ 18 మందికి క్వార్టర్స్ కేటాయించారు. ఈ కౌన్సిలింగ్ లో ఎస్ఓటు జీఎం మాలోత్ రాముడు, ఎఐటియుసి గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవిందర్, అధికార ప్రతినిధి అరవింద్ రావు (ఎజిఎం పర్సనల్), ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సంతోష్ కుమార్, సీనియర్ ఎస్టేట్ ఆఫీసర్ సునీత, సివిల్ ఎస్ఈ ప్రతాపగిరి రాజు, డివైపీఎం వేణు గోపాల్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షరీఫ్ మహ్మద్, షిఫ్ట్ జమేదార్ గూడెపు శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ జ్యోతి, క్వార్టర్ సెక్షన్ గార్డ్ రాజ్ కుమార్, పాల్గొన్నారు.

## ఘనంగా గౌడ సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు

**సూర్య,రాయికల్**



మండలంలోని మూటపల్లి గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ద్యావతి పూజారుల విన్యాసాల మధ్య,జమిడిక మోతల మధ్య మహిళలు బోనాలను నెత్తిన ధరించి, గ్రామ శివారులోని ఎల్లమ్మ ఆలయం వద్దకు ఊరేగింపుగా వెళ్లి అమ్మ వారికి నైవేద్యం గా సమర్పించారు. అనంతరం తమ కుటుంబ సభ్యులు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుతూ ఒడి బియ్యాన్ని సమర్పించారు.ఈ కార్యక్రమం లో నాగరాజు గౌడ్,నరేష్ గౌడ్,సురేష్ గౌడ్, రాజేశం గౌడ్,రాయలింగు గౌడ్,సర్పంచ్ సంగెం కీర్తన రమేష్,గౌడ్ సంఘం సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

## ధోబి ఘాట్ ను ఉపయోగం లోకి తీసుకురండి

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని నూతల కుంట వద్ద గల ధోభిఘాట్ ను ఉపయోగంలోకి తేవాలని రజక సంఘం నాయకులు కమాన్ పూర్ సర్పంచ్ రంగు సత్య నారాయణ కు వినతి పత్రం బుధవారం అందజేశారు. గత 4,5 సంవత్సరాల నుండి.. చెత్త చెదారం మరియు చికెన్ మటన్ షాప్ వాళ్ళు వ్యర్థ పదార్థాలు పారి వేయడం జరుగుతుంది, ఫంక్షన్ హాల్ వాళ్ళు తిన్న ఇస్తారకులు వడేస్తున్నారని తెలిపారు. ఉప్పరి సంఘం వాడ డ్రైనేజీ కాలువ కూడా దోభీఘాట్ భూమి లోకి కలపటం జరిగిందని, వీటి వలన దుర్వాసన రావడం రజకుల వృత్తి చేయలేక చాలా ఇబ్బంది పడుతున్నామని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ కమాన్ పూర్ గ్రామ సర్పంచ్ రంగు సత్య నారాయణ కు వినతి పత్రం అంద చేశారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షుడు జంగపల్లి వెంకటే శం, ఉపాధ్యక్షులు జంగపల్లి ఎల్లయ్య, రజక సభ్యులు పాల్గొన్నారు.

## ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘ నూతన కార్యవర్గ ఎన్నిక

**సూర్య, చందుర్తి**



చందుర్తి ఉన్నత పాఠశాల చందుర్తిలో ఎస్సీ.ఎస్టీ ఉపాధ్యాయ సంఘం కార్యవర్గ సమావేశం జిల్లా ఉపాధ్యక్షులు కటుకూరి ముఖేష్ అధ్యక్షతన చందుర్తి మండల సంఘ నిర్మాణం కార్యక్రమం జరిగినది ఇందులో చందుర్తి మండలానికి ఎస్సీ.ఎస్టీ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులుగా మోరె కుమార్ ప్రాథమిక పాఠశాల తిమ్మాపూర్ ప్రధాన కార్యదర్శిగా గంగధర రమేష్ ప్రాథమిక పాఠశాల మూడపల్లి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు మహిళా అధ్యక్షురాలిగా నాతరి నాగమణి క్యాషియర్ గా బండ శంకర్ జిల్లా కార్యదర్శులుగా కోరెపు శ్రీనివాస్ బండ నర్సయ్య రాకం రవికుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు కార్యవర్గ సభ్యులుగా బి సరస్వతి రొండి చంద్రకళ లు ఉన్నారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మోరె కుమార్ మాట్లాతూ ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డి.ఏ లను ప్రకటించి పి.ఆర్.సి అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తహసీల్దార్,ఎంపిడిఓ కార్యాలయలకు భూమి పరిశీలన

**సూర్య, వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం కేంద్రంలో తహశీల్దార్, ఎంపిడిఓ కార్యాలయలకు స్థలాన్ని రైతు వేదిక పక్కన ఉన్న వీర్నపల్లి గ్రామపంచాయతికి సంబందించిన భూమిని గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఇంచార్జి తహశీల్దార్ ముక్తార్ పాషా మాట్లాడుతూ.. ఎమ్మార్వో ఆఫీసు, ఎంపిడివో ఆఫీస్ కు 20 గుంటల భూమిని పరిశీలించి ఉన్నత అధికారులకు నివేదిక అందిస్తామని తెలిపారు, అందించిన వెంటనే ప్రభుత్వ కార్యాలయల నిర్మాణపు ఏర్పాటుకు కృషి జరుగుతుందని అన్నారు .ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లారపు జ్యోత్స్న-అరుణ్ కుమార్, ఉప సర్పంచ్ నరేష్, సెస్ డైరెక్టర్ మల్లేశం, ఎంపిడివో శ్రీలేఖ, ఏఎంసి వైస్ చైర్మన్ లేంకల లక్ష్మణ్, మాజీ సర్పంచ్ పాటి దినకర్,వార్డు సభ్యులు, గ్రామస్తులు,గ్రామ పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా సాగిన గోపు మల్లారెడ్డి నామినేషన్ కార్యక్రమం

## - గోపు మల్లారెడ్డి గెలుపు కోసం 8వ డివిజన్ ప్రజలు ప్రతిఒక్కరు కృషిచేయాలి...

## - మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ

**సూర్య, తిమ్మాపూర్**

కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని 8వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గోపు మల్లారెడ్డి గురువారం అట్టహాసంగా నామినేషన్ వేశారు. డివిజన్ ప్రజలు పార్టీ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి నిర్వహించిన భారీ ర్యాలీ అలుగునూరు నుంచి ఎన్టీఆర్ విగ్రహం, కోతి రాంపూర్, కమాన్ చౌరస్తా మీదుగా నగరపాలక సంస్థ కార్యాలయం వరకు సాగింది. ర్యాలీ ప్రారంభ సందర్భంగా టీపీసీసీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయం అన్నారు. 8వ డివిజన్ అభ్యర్థి గోపు మల్లారెడ్డిని గెలిపించుకోవడం ద్వారా ప్రజలు మార్పుకు నాంది పలుకాలని కోరారు. ఎమ్మెల్యేగా తాను ఈ గ్రామానికి ఎంతో చేశానని, ఇంకా చేయాల్సినవి కూడా ఉన్నాయని, ఆ పనులు



పూర్తిచేసే పూచీ నాదేనన్నారు. కష్టకాలంలో వెన్నంటి ఉన్న అలుగునూరు ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉండే బాధ్యత తనదేనన్నారు. ఇక నుంచి ఆ బాధ్యతను మల్లన్నకు అప్పగించాలని ఆయన ప్రజలను కోరారు. ఎమ్మెల్యే సతీమణి, అంకిత్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ అధినేత డాక్టర్ కవ్వంపల్లి అనురాధ మాట్లాడుతూ కార్పొరేషన్ ఎన్నికల్లో గోపు మల్లారెడ్డిని గెలిపించుకోవడం ద్వారా అలుగునూర్ ప్రజలు తమ ఐక్యతను చాటుకోవాలని కోరారు. మల్లారెడ్డి గురించి అలుగునూరు ప్రజలకు కొత్తగా తాను చెప్పాల్సింది ఏమీ లేదని, పట్టుదలతో పనులు సాధించుకోగలిగే సత్తా మల్లారెడ్డికి ఉందని పేర్కొన్నారు. మల్లారెడ్డిని గెలిపించుకుంటే గ్రామం మరింత అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుందని డాక్టర్ అనూరాధ పేర్కొన్నారు. ఈ ర్యాలీలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, ఎనిమిదవ డివిజన్ పార్టీ అధ్యక్షుడు తమ్మనవేని రమేష్ యాదవ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారు రమేష్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్, పార్టీ నాయకులు కంది లక్ష్మీనారాయణ గౌడ్, కంది అశోక్ రెడ్డి, ముంజ శ్రీకాంత్ గౌడ్, మామిడి నరేందర్ రెడ్డి, చింతం కిష్టయ్య తుమ్మనపల్లి శ్రీనివాసరావు, శ్రీగిరి రంగారావు, కుంట రాజేందర్ రెడ్డి, మామిడి అనిల్ కుమార్, కొత్త తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జాతరలో ఎలాంటి అలజడులు సృష్టించవద్దు

## - ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

## - పెద్దపల్లి డిసిపి బి.రాం రెడ్డి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సమ్మక్క-సారలమ్మ జాతరలో ఎలాంటి అలజడులు సృష్టించవద్దని, జాతర ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని పెద్దపల్లి డిసిపి బి.రాంరెడ్డి, గోదావరిఖని ఏసిపి మడత రమేష్ అన్నారు. బుధవారం కమాన్ పూర్ మండలంలోని గుండారం గ్రామంలో కొనసాగుతున్న సమ్మక్క సారమ్మ జాతర ప్రదేశాన్ని ఆయన పరిశీలించి అమ్మవార్లను దర్శించుకున్నారు. పెద్దపల్లి జిల్లాలో పలుచోట్ల జాతర కొనసాగుతుందని అందులో భాగంగా అన్నిచోట్ల పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గస్తీ తిరగడం జరుగుతుందని, అలాగే ఎవరైనా మద్యం సేవించి గొడవలు సృష్టిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గోదావరిఖనిలో డిస్ట్రిక్ గార్డ్, సింగరేణి ఎస్ అండ్ పీసీ సహకారంతో బందోబస్తు నిర్వహించడం జరుగుతుందని స్పష్టం చేశారు. కాగా గుండారం గ్రామ సర్పంచ్ జంగిలిపోచాలు డీసీపీ బి.రాంరెడ్డి, గోదావరిఖని ఏసిపి మడత రమేష్, ఎస్సై కొట్టే ప్రసాద్ లను సాదరంగా ఆహ్వానించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జాతర కమిటీ సభ్యులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# రామగుండం రిక్రియేషన్ క్లబ్ ఆధ్వర్యంలో భక్తులకు ఉచిత పులిహోర పంపిణీ

**సూర్య-గోదావరిఖని:**



రామగుండం రిక్రియేషన్ క్లబ్ వారు పట్టణ శివారు లోని పవిత్ర గోదావరి నది తీరాన జరుగుతున్న సమ్మక్క-సారలమ్మ జాతరలో భక్తులకు గురువారం రెండో రోజు ఉచిత పులిహోర పంపిణీ చేశారు. రామగుండం రిక్రియేషన్ క్లబ్ అధ్యక్షులు బల్మూరి అమరేందర్ రావు సూచన మేరకు రెండవ రోజు పులిహోర వితరణ కార్యక్రమానికి ప్రముఖ సింగరేణి కాంట్రాక్టర్ కొల్లూరి శ్రీనివాస్ ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా పులిహోర వితరణ కార్యక్రమంలో పాల్గొన్న సింగరేణి శ్రీనివాస్ మాట్లాడుతూ సమ్మక్క-సారలమ్మ జాతర సందర్భంగా భక్తులకు ఉచితంగా పులిహోర పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న రామగుండం రిక్రియేషన్ క్లబ్ వారిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తుల ఆకలి తీర్చే విధంగా సేవా భావంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం గొప్ప విషయం అని అన్నారు. అడవితల్లి సమ్మక్క-సారలమ్మల ఆశీస్సులు రామగుండం రిక్రియేషన్ క్లబ్ వారికి ఉంటాయని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో రామగుండం రిక్రియేషన్ క్లబ్ కోశాధికారి తూముల అశోక్ రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ, ప్రముఖ పాత్రికేయులు నిట్టూరి జీవన్ బాబు, కొల్లూరి శ్రీనివాస్, ఈద జగన్మోహన్ రెడ్డి, ఏలేశ్వరం చంద్రమౌళి, కొమురవెల్లి సుధాకర్, తూముల సంతోష్ రావు, రెడ్డి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సీఎస్ఆర్ పనులకు గుర్తింపుగా బీకన్ ఆఫ్ హోప్ అవార్డు

-జిల్లాలో అత్యధిక సీఎస్ఆర్ పనులు చేసినందుకు గుర్తింపు

-ఐదేళ్లలో రూ.15 కోట్లకు పైగా సీఎస్ఆర్ నిధులతో గ్రామాభివృద్ధి కార్యక్రమాలకు చేయూత.

-జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు బహూకరణ

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సామాజిక బాధ్యత కార్యక్రమాలకు మరో గుర్తింపు లభించింది. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పట్టణాలు, గిరిజన గ్రామాల్లో చేపట్టిన సీఎస్ఆర్ పనులకు ప్రశంసగా బీకన్ ఆఫ్ హోప్ అనే అవార్డును పొందింది. ఇటీవల భద్రాచలం ట్రైబల్ భవన్ లో జరిగిన సీఎస్ఆర్ సమ్మిట్ లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఈ అవార్డును సింగరేణి సంస్థ జనరల్ మేనేజర్ వెల్ఫేర్ అండ్ సీఎస్ఆర్ జి.వెంకట కిరణ్ కుమార్ కు, సీఎస్ఆర్ అధికారి గట్టు స్వామికి అందజేశారు. ఈ సందర్భంగా సింగరేణి సంస్థ సేవలను ప్రశంసించారు. సింగరేణి సంస్థ గత ఐదేళ్ల కాలంలో రూ.15 కోట్లను సీఎస్ఆర్ నిధులు వెచ్చించి పాఠశాలల భవనాలు, రోడ్లు, డ్రైనేజీలు వంటి ప్రజోపయోగ మైన అనేక పనులను చేపట్టిందని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అత్యధిక సీఎస్ఆర్ పనులు చేపట్టినందుకు గుర్తింపుగా ఈ అవార్డును సింగరేణి సంస్థకు బహూకరిస్తున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో పోటీకి సిద్ధమైన జనసేనపార్టీ

**సూర్య,రాయికల్**



జనసేన పార్టీ అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు తెలంగాణా రాష్ట్ర అదినాయకత్వ సూచన ల మేరకు తెలంగాణా లో జరిగే కార్పొరేషన్, మున్సిపల్ ఎన్నికల్లో జనసేన పార్టీ పోటీ చేస్తున్నదని జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జి బెక్కం జనార్ధన్ తెలిపారు.రాయికల్ మండలం మున్సిపల్ ఎన్నికల్లో 3 వార్డు నుండి కౌన్సిలర్ గా చౌహాన్ శ్రీనివాస్,5 వార్డు నుండి కౌన్సిలర్ అభ్యర్థి గా కాసవేణి హేమలత నామినేషన్ వేశారు.ఈ కార్య క్రమం లో జగిత్యాల పట్టణం కోర్డినేటర్ బొల్లి రాము,రాయికల్ కో ఆర్డి నేటర్ లు బత్తిని బాబు,బెక్కం ప్రవీణ్,జైపాల్ రెడ్డి,తోకల శ్రీధర్లు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి

**సూర్య ఎండపల్లి**



మండలంలోని రాజారాంపల్లి ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని గురువారం రోజున జగిత్యాల జిల్లా వైద్యాధికారిని డాక్టర్ సుజాత పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన పలు రికార్డులు పాటు ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం పరిధిలో హైపర్ టెన్షన్, డయాబెటిక్, లెప్రసీ,టీబీ,ఎన్ సిడి వివరాలు,అలాగే కుక్క కాటు కోతికాటు వ్యాక్సిన్ ,మందుల గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది.అలాగే రాజారాంపల్లి సమ్మక్క సారక్క జాతరలో ఏర్పాటుచేసిన హెల్త్ కాంప్ ను సందర్శించడం జరిగింది. అనంతరం సిబ్బందికి పలు సూచనలు చేశారు,ఈ కార్యక్రమంలో,మండల వైద్యాధికారి డాక్టర్ పి.లవ కుమార్,డిపిఓ రవీందర్ ,డిపిహెచ్ఎన్ జ్యోతి,సూపర్వైజర్ మనోరమ,పి లావణ్య ఏఎన్ఎం,ఎస్.శ్రీనివాస్ ఎంపిహెచ్ఎ ఎం ఆశావర్కర్లు జమున,సరస్వతి పాల్గొన్నారు.

# పరిహార ఆకస్మిక సెలవులు మంజూరు చేయాలి ఎం ఈ ఓ కి వినతి పత్రం

**సూర్య ఎండపల్లి**

ఎండపల్లి మండల ప్రోగ్రెస్సివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్, తెలంగాణ స్టేట్, ఆధ్వ ర్యంలో రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సెలవు దినాల్లో విధులు నిర్వర్తించిన ఉపాధ్యాయులకు పరిహార ఆకస్మిక సెలవులు సిసి ఎల్ ఎస్,మంజూరు చేయాల్సిందిగా ఎంఈఓకి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా పిఆర్టియుటిఎస్ డైరీని, ఎంఈఓకి బహూకరించారు ఈ కార్యక్రమంలో పిఆర్టియుటిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మామిడి సంతోష్, మండల ప్రధాన కార్యదర్శి జోగం శ్రీనివాస్,నాయకులు బి శ్రీనివాస్, ఆజ నేయులు,వెంకటస్వామి,సదానందం,చోటేమియా జి.శ్రీనివాస్ పాల్గొన్నారు.



# ఫిబ్రవరి-12న నిర్వహించే దేశవ్యాప్త సమ్మె ను విజయవంతం చేయండి

**సూర్య, సెంటినరీ కాలనీ**



దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సమ్మె విజయవంతం కై నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న ఆధ్వర్యంలో అడ్రియాల జీఎం కొలిపాక నాగేశ్వరరావు కి సమ్మె నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడలను ఏప్రిల్ నుండి అమలు చేయబోతున్నారని, కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జరిగే ఈ సమ్మెలో అన్ని రంగాల కార్మికులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సమ్మెను విఫలం చేసి ప్రయత్నం చేస్తుందని చెప్పారు. పోరాడి సాధించిన 8.00 గంటల పనిదినాన్ని 10.00 గంటల పనిదినం చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. ఫిబ్రవరి-12వ తేదీన సమ్మెకు రాష్ట్రంలో ప్రధానంగా సంఘటిత, అసంఘటిత రంగాల కార్మికులు ముందుండి పోరాడితే తప్ప ఈ సమ్మె విజయవంతం కాదని, కావున కార్మికులందరూ సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగరాజు, రాకేష్, రవీందర్, శివ, రాజు, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి-2వ తేదీ నుంచి గ్రామాల్లో స్పెషల్ డ్రైవ్

## - త్రాగునీటికి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు

## - ఎంపీడీవో బద్రి శైలజారాణి

**సూర్య, సెంటినరీ కాలనీ**



పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశాల మేరకు రాబోయే వేసవి కాలంలో త్రాగునీటి ఇబ్బంది లేకుండా ఫిబ్రవరి 2 తేదీ నుండి 20వ తేదీ వరకు రామగిరి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలో త్రాగునీటికి స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో బద్రి శైలజారాణి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 2న రత్నాపూర్, లొంక కేశారం, ఫిబ్రవరి 9న పన్నూర్, 10 తేదీన కల్వచర్ల, 11తేదీన నాగేపల్లి, 12వ తేదీన నవాబ్ పేట, బేగంపేట, 13వ తేదీన ఆదివారంపేట, లద్నాపూర్, 17వ తేదీన రాజాపూర్, బుధవారం పేట, 18వ తేదీన సింగిరెడ్డి పల్లె, చందనాపూర్, 19వ తేదీన ముస్త్యాల, ఫిబ్రవరి-20వ తేదీన సుందిళ్ల గ్రామ పంచాయతీలలో త్రాగునీటి కి సంబంధించి స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలిపారు.

# 11వ వార్డులో అలుపెరుగని మార్పుకు నాంది

## - కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా షాహెదా--పీర్ మహమ్మద్ నామినేషన్

**సూర్య ,వేములవాడ**

వేములవాడ మున్సిపల్ ఎన్నికల్లో పట్టణంలోని 11వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా షాహెదా-పీర్ మహమ్మద్ గురువారం నామినేషన్ దాఖలు చేశారు.ఈ సందర్భంగా వార్డు ప్రజలు,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయకులు,కార్యకర్తల్లో నూతన ఉత్సాహం కనిపించింది.అనంతరం వారు మాట్లాడుతూ తమ వార్డు అభివృద్ధి, సంక్షేమం,ప్రజాసేవలకు నూతన దిశ చూపే మార్పుకు అలుపెరుగని నాంది పలికిందన్నారు.ముఖ్యంగా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించే నాయకత్వమే తమ లక్ష్యమని అభ్యర్థి షాహెదా - పీర్ మహమ్మద్ పేర్కొన్నారు.వార్డులోని మహిళల అభ్యున్నతి,మౌలిక సదుపాయాల అభివృద్ధి,పేదల



సంక్షేమం కోసం నిరంతరం పోరాడతామని వారు హామీ ఇస్తున్నారు.మంచి తనానికి మారు పేరుగా నిలిచే పీర్ మహమ్మద్ దంపతులు వార్డు అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా ప్రచారంలో ముందు కు సాగుతున్నారు.రాష్ట్ర ప్రభుత్వ విప్,స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వేములవాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తుండటంతో ఆయన నాయకత్వం పట్ల ప్రజల్లో విశ్వాసం మరింత బలపడుతోంది.ఆయన మార్గదర్శకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రజల గుండెల్లో ప్రత్యేకమైన స్థానం సంపాదించుకుంటుంది.ప్రజల కోసం పని చేసే నిజమైన నాయకత్వాకి మాత్రమే ప్రజలు ఈసారి పట్టం కట్టాలని ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపునిస్తున్నారు.అభివృద్ధి, సంక్షేమం అనే నినాదంతో 11వ వార్డులో కాంగ్రెస్ పార్టీ విజయానికి బాటలు వేస్తోందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.ఈ వార్డులో ఈసారి మార్పు ఖాయమనే నమ్మకం ప్రజల్లో స్పష్టంగా కనిపిస్తోంది.ఫిబ్రవరి 11న నిర్వహించే వేములవాడ మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు చేతి గుర్తుపై ఓటు వేసి తమను వార్డు కౌన్సిలర్ గా భారీ మెజారిటీతో గెలిపించాలని షాహెదా పీర్ మహమ్మద్ దంపతులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు.

### వేములవాడ మున్సిపల్ లో మొత్తం నామినేషన్లు 90 దాఖలు

**సూర్య, వేములవాడ**



వేములవాడ మున్సిపల్ ఎన్నికల్లో రెండవ రోజు మొత్తం నామినేషన్లు 90 దాఖలు అయ్యాయి.కాంగ్రెస్ - 28, బీజేపీ - 24,బీఆర్ఎస్ - 21, జనసేన- 5, సీపీఐ 2,బీఎస్పీ- 1ఇండిపెండెంట్ -9 దాఖలు అయ్యాయి. శుక్రవారం నామినేషన్ల గడువు ముగియనుంది.

### ఎస్ అండ్ పిసి గార్డ్ మృతి

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం నాగేపల్లి గ్రామానికి చెందిన ఎస్ అండ్ పిసి కలవేన శ్రీనివాస్ గురువారం తెల్లవారుజామున ఆకస్మికంగా మృతి చెందారు. సమ్మక్క-సారక్క దేవుని చేసుకోవడానికి భూపాలపల్లి నుండి ఇక్కడికి రావడం జరిగింది. అనుకోని రీతిలో అస్వస్థతకు గురి కాగా సెంటినరీ కాలనీ డిస్పెన్సరీ కి తీసుకెళ్లగా మృతి చెందాడని నిర్ధారించారు. ఈయన భూపాలపల్లి డివిజన్ లో సెక్యూరిటీ గార్డ్ గా పనిచేస్తున్నారు. ఈయనకు భార్య, ఇద్దరు కుమారులు, ఒక కూతురు ఉన్నారు.

### మున్సిపల్ ఎన్నికల్లో రెండవ రోజు భారీగా నామినేషన్లు

**సూర్య,రాయికల్**



మున్సిపల్ ఎన్నికల్లో రెండవ రోజు వివిధ పార్టీల నాయకులు భారీగా నామినేషన్లు వేశారు.కాంగ్రెస్ తరపున 15 మంది,బారాస పార్టీ తరపున 8 మంది,బీజేపీ తరపున 8 మంది,జనసేన పార్టీ తరపున 2,స్వతంత్రులు ఒక్కరు,మొత్తంగా 34 మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారు.కాగా కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వర్గం,మాజీ మంత్రి జీవన్ రెడ్డి వర్గం అభ్యర్థులు ఎక్కువగా నామినేషన్లు వేశారు. బీ ఫామ్ పార్టీ ఎవరికి ఇస్తే వారు బరిలో ఉండనున్నారు.టికెట్ లు రాని కొంత మంది రెబల్ గా పోటీ చేసేందుకు సిద్ధపడుతున్నారు.

### రాజారాంపల్లి సమ్మక్క సారలమ్మ దర్శనంకు తరలి వచ్చిన భక్తులు

**సూర్య, ఎండపల్లి**



మండలంలోని రాజారాంపల్లి లో జరుగుతున్న సమ్మక్క,సారలమ్మ జాతర మహోత్సవంలో సమ్మక్క సారలమ్మ దర్శనం కోసం భక్తులు అధికంగా తరలివచ్చారు. కోరికలు నెరవేర్చే, దేవతలుగా వెలుగొందుతున్న తల్లులను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.వన దేవతలకు చీర,సారె, పసుపు,కుంకుమలు సమర్పించి భక్తులు తమ బరువుకు తూగేలా 'బంగారం' (బెల్లం) అమ్మవార్లకు సమర్పించుకుని మొక్కులు తీర్చుకుంటారు.మేకలు, కోళ్లను కోసుకొని సేద తీరుతున్నారు, జాతర పరిసరాలు జన సంద్రంతో కిక్కిరిసిపోయాయి. రహదారుల వెంట చెట్లకింద భక్తులు విడిది చేస్తున్నారు, ప్రకృతి ఒడిలో వంటలు చేసుకొని విందుభోజనాలు చేస్తూ ఇళ్లకు తిరుగు ప్రయాణమవుతున్నారు.కాగా సమ్మక్క సారలమ్మ దర్శనంకు ఆలయ కమిటీ చేసిన ఏర్పాట్లపై సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

### గద్దె పై కొలువుదీరిన చేరుకున్న వన దేవతలు.

**- సమ్మక్క ఆగమనంతో జాతర జోరు**

**సూర్య, ఓదెల**



మినీ మేడారంగా పేరుగాంచిన ఓదెల మండలం కొలనూర్ సమ్మక్క సారలమ్మ జాతర గురువారం రాత్రి సమ్మక్క తల్లి ఆగమనంతో ,జాతర సంబరం మొదలైంది. సమ్మక్క తల్లి ఆగమనానికి ఉదయం నుంచి కోయ పూజారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఉదయం కంక వనాన్ని గద్దెపై ప్రతిష్టించారు. గురువారం రోజు రాత్రి కోయ పూజారి అశోక్ ఆధ్వర్యంలో గుట్టపై ఉన్న సమ్మక్క రూపమైన కుంకుమ భరిణ కు కోయ పూజారులు ప్రత్యేక పూజలు చేసి అక్కడినుంచి డప్పు చప్పుళ్ళు , కోలాహల మధ్య శివశక్తుల పూనకాలతో అమ్మవారిని గద్దెకు తీసుకువచ్చారు.అమ్మవారు గద్దెకు చేరుకోవడంతో జాతర కీలక స్థాయికి చేరుకుంది. భక్తులు రాత్రి నుంచే తమ మొక్కు బడులను గద్దెల పై కొలువైన అమ్మవార్లకు చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ చీరే సారే తో పాటు ఒడి బియ్యం, నిలువెత్తు బంగారాన్ని సమర్పించి భక్తిలో లీనమయ్యారు. జాతర కమిటీ చైర్మన్ మధునయ్య, వైస్ చైర్మన్ సదయ్య గౌడ్, సర్పంచ్ పల్లె కనకయ్య,ఉప సర్పంచ్ పాకాల సంపత్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఢిల్లీ శంకర్ ,నాయకులు సంజీవరెడ్డి, బైరెడ్డి వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బైరి రవి గౌడ్, కుంచం మల్లయ్య, మాటూరి వెంకట స్వామి, కొల్లూరు కుమార్, తదితరులు అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. స్థానిక ఎస్సై దీకొండ రమేష్ జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు నిర్వహించారు.

### కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ లో చేరిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య, సిరిసిల్ల టౌన్**



మున్సిపల్ ఎన్నికల వేల సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ నుండిఆరవ వార్డు నాయకుడు దూడం రజని శ్రీనివాస్ సిరిసిల్ల తెలంగాణ భవన్ లో కేటీఆర్ సమక్షంలో పార్టీలో చేరారు.గులాబీ కండువా కప్పి దూడం రజని శ్రీనివాస్ తో పాటు వారి అనుచరుల ను పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు కేటీఆర్. ఈ కార్యక్రమంలో కేటీఆర్ తో పాటు బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య,సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికల ఇంచార్జి తుల ఉమ,కెడిసిసిబి మాజీ చైర్మన్ కొండూరు రవీందర్ రావు,పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి,రాష్ట్ర నాయకుడు చీటి నర్సింగ రావు,మాజీ జెడ్పి వైస్ చైర్మన్ సిద్ధం వేణుతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

### ఆర్జీ-3 జీఎం ను కలిసిన బిట్టుపల్లి గ్రామస్థులు

**సూర్య, సెంటినరీ కాలనీ**

మంథని మండలం బిట్టుపల్లి గ్రామ సర్పంచ్ పోగుల లావణ్య మహేందర్ తో పాటు గ్రామస్థులు గురువారం ఆర్జీ-3 జీఎం సుంకర మధుసూదన్ ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు గ్రామంలో రామాలయం నిర్మాణం తో పాటు వాటర్ ప్లాంట్, వాటర్ ట్యాంక్, స్ట్రీట్ లైట్స్ యువతకు ఉపాధి కల్పించే విధంగా చూడాలని వారు జీఎం ను కోరారు . జీఎం సుంకర మధుసూదన్ సమస్యలను విని సానుకూలంగా పరిష్కారానికి సహకరిస్తానని సర్పంచ్ కు గ్రామాభివృద్ధికి తోడ్పడుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పోగుల సాగర్, చిలివేరి మల్లయ్య, దేవ సమ్మయ్య, చెరుకుతోట భగత్, పోగుల సురేందర్, గువ్వల రమేష్ , పెనగొండ అభిషేక్, దేవ మనోహర్, వేముల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

### నామినేషన్,పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన డిఎస్పీ

**సూర్య, రాయికల్**



మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రాయికల్ పట్టణంలోని పోలింగ్ కేంద్రాలైన ప్రభుత్వ ఉన్నత పాఠశాల,మున్సిపల్ కార్యాలయం లో నామినేషన్ కేంద్రాన్ని జగిత్యాల డిఎస్పి రఘు చందర్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంబంధిత పోలింగ్,పోలీస్ అధికారులు ఎన్నికల ప్రక్రియ సజావుగా పూర్తయ్యేలా విధులు నిర్వహించాలని,పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉన్నందున ప్రజలు నాయకులు ఎన్నికల అనుసరిస్తూ అధికారులకు సహకరించాలని ఆయన కోరారు వీరి వెంట జగిత్యాల రూరల్ సీఐ సుధాకర్, రాయికల్ ఎస్సై సుదీర్ రావు పాల్గొన్నారు.

### మల్యాల ఎక్స్ రోడ్ లోని ఆల్ఫోర్స్ ఎస్ఎస్వీ పాఠశాలలో సమ్మక్క--సారక్క జాతర

**సూర్య మల్యాల**



మల్యాల ఎక్స్ రోడ్ లోని గల ఆల్ఫోర్స్ ఎస్ ఎస్ వి పాఠశాలలో సమ్మక్క సారక్క జాతర కార్యక్రమాన్ని ఘనంగా గురువారం నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులు మేడారం జాతరను తలపించేలా సాంప్రదాయ దుస్తులు ధరించి, వివిధ సమ్మక్క--సారక్క వేషధారణలతో కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. వారు సమ్మక్క--సారక్క జాతరకు సంబంధించిన సంప్రదాయాలు, ఆచారాలు, పూజ విధానాలను వివరించి అందరినీ ఆకట్టుకున్నారు.వనదేవతలకు ఇష్టమైన బంగారాన్ని జోకిగా తీసుకువచ్చి అందరికీ పంచిపెట్టారు. సమ్మక్క సారక్క జాతరకు దేశంలోని అనేక రాష్ట్రాల నుంచి ఆదివాసీలు మాత్రమే కాకుండా అన్ని వర్గాల ప్రజలు మేడారానికి తరలివచ్చి అమ్మవారిని భక్తిశ్రద్ధలతో కొలుస్తారని విద్యార్థులు వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో సాంస్కృతిక విలువలు, సంప్రదాయాలపై అవగాహన మరింత పెరిగిందని పాఠశాల యాజమాన్యం పేర్కొంది. ఈ కార్యక్రమంలో ఆల్ఫోర్స్ పాఠశాల ప్రిన్సిపాల్ అనూష ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

### ఘనంగా భీష్మా ఏకాదశి వేడుకలు

**సూర్య, రాయికల్**



పట్టణంలోని ఇటిక్యాల క్రాస్ రోడ్డు వద్ద గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో భీష్మ ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భీష్ముని జెండా ఆవిష్కరించి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ భీష్ముడు జన్మించిన వంశంలో పుట్టిన గంగ పుత్రులు అందరూ అదృష్టవంతులని అట్టి వంశంలో జన్మించినందుకు గర్వ పడుతున్నామని నాయకులు పేర్కొన్నారు ఇట్టి కార్యక్రమంలో గంగపుత్ర సంఘం మండల యువజన అధ్యక్షులు కల్లెడ ధర్మపురి,పట్టణ అధ్యక్షుడు తోపారపు రవీందర్,నాయకులు ఆశాలు, సురేష్, మహేష్,రమేష్,రంజిత,రమేష్,భూమేష్,రాజాం, రాజు రెడ్డి,నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

### ఎస్ఆర్ఆర్ అటనామస్ కళాశాల డిగ్రీ సెమిస్టర్ ఫలితాల విడుదల

**సూర్య, కొత్తపల్లి**

స్థానిక శ్రీ రాజరాజేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ సైన్స్ అటనామస్ కళాశాల డిగ్రీ మూడవ, ఐదవ సెమిస్టర్ ఫలితాలను కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కల్వకుంట రామకృష్ణ, కళాశాల కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ తిరుకోవెల శ్రీనివాస్ మరియు అధ్యాపకుల బృందంతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఆచార్య కల్వకుంట్ల రామకృష్ణ మరియు కళాశాల కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ తిరుకోవెల శ్రీనివాస్ మాట్లాడుతూ డిగ్రీ మూడవ సెమిస్టర్ లో 53 శాతం మరియు ఐదవ సెమిస్టర్ లో 63 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు తెలియజేశారు. విద్యార్థులు డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.ఎస్ఆర్ఆర్.ఆర్గ్.ఇన్ వెబ్సైట్లో తమ ఫలితాలను చూసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కల్వకుంట రామకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ నితిన్ పాఠక్ టి రాజయ్య, టీజీసీటీఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ తిరుకోవెల శ్రీనివాస్ అదనపు పరీక్షల నియంత్రణ అధికారులు టి కరుణాకర్ డాక్టర్ ఎం మల్లారెడ్డి అకాడమిక్ సమన్వయకర్తలు డాక్టర్ ఏ శంకరయ్య కట్ట వేణు అటనామస్ సమన్వయకర్త డాక్టర్ సత్య ప్రకాష్ ఐక్యూఏసి సమన్వయకర్త డాక్టర్ హర్ప్రీత్ కౌర్ మరియు స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ మల్లారం శ్రీనివాస్ రెడ్డి మరియు వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

# రెండవ రోజు కొనసాగిన నామినేషన్ల పర్వం

**సూర్య సిరిసిల్ల టౌన్**

సిరిసిల్ల మున్సిపాలిటీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ రెండవ రోజు సాగింది. ఉత్సాహవంతులు అత్యంత ఉత్సాహంతో నేటి ఉదయం నుంచి వివిధ పార్టీల తరపున 130 నామినేషన్లు దాఖలు చేశారు. సిరిసిల్ల బల్దియా ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో రెండవ రోజు నామినేషన్ పర్వం జోరుగా సాగింది. కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు మధ్య రెండవ రోజు 130 నామినేషన్లు దాఖలయ్యాయి. పుర పోరులో నామినేషన్ల పర్వం తొలి అంకం కాగా ఉత్సాహవంతులు అత్యంత ఉత్సాహంగా డప్పు చప్పులతో తన అనుచర వర్గంతో వార్డుల నుండి తరలివచ్చి సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ సెంటర్లో నామినేష న్లను దాఖలు చేశారు. కార్మిక క్షేత్రమైన సిరిసిల్ల పట్టణంలోని 39 వార్డుల నుండి ఔత్సాహికులు ఉత్సాహంగా నామినేషన్ వేశారు. ఐదు గంటల



లోపు వచ్చిన అభ్యర్థులను మాత్రమే లోపలికి అనుమతించారు. నామినేషన్ల స్వీకరణకు పురపాలక సంఘం ఏర్పాట్లు చేసింది. రిటర్నింగ్ ఆఫీసర్ ఆర్టీవో వెంకటేశ్వర్లు నామినేషన్లను ఆద్యాంతం పరిశీలించారు. నామినేషన్ లో స్వీకరించడానికి 39 వార్డులకు గాను 13 కౌంటర్లను ఏర్పాటు చేసి తగినంత సిబ్బందిని సమకూర్చారు. నామినేషన్ సెంటర్ కు వంద మీటర్ల దూరంలో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. మీడియాను అనుమతించలేదు. దీంతో విమర్శలు వెల్లు వెత్తాయి. నామినేషన్లు వేసే అభ్యర్థితో పాటు మరో ఇద్దరికి మాత్రమే లోనికి అనుమ తించారు. ఇప్పటివరకు 150 నామినేషన్లు దాఖ లు అయ్యాయి. జిల్లా అడిషనల్ ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీ నాగేంద్ర చారి, టౌన్ సీఐ కృష్ణ బందోబస్తు నిర్వహించారు. జిల్లా ఎన్నికల అబ్జర్వర్ శ్రీనివాస్ నామినేషన్ సెంటర్ ను పరిశీలించారు. నిన్నటి రోజు మున్సిపల్ అధికారులు నో డ్యూ సర్టిఫికెట్లు ఇవ్వడంలో విఫలం కాగా అదనంగా ఐదు సెంటర్లను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు నో డ్యూ సర్టిఫికెట్లను అందించారు.



## గద్దెలకు వచ్చిన సమ్మక్క సారలమ్మ

**- భక్త జన సంద్రంతో నిండిన నీరుకుళ్ల**

**సూర్య సుల్తానాబాద్**



తెలంగాణ వన దేవతలు సమక్క సారలమ్మ జాతరలో భాగంగా నీరుకుల్ల జాతరలో గురు వారం కోయ పూజారులు రంగ నాయ కుల గుట్ట నుండి కుంకుమ భరణిలో సమ్మక్కను గద్దె పైకి తీసుకు వచ్చారు. సమ్మక్క సారలమ్మలు గద్దెలపై కొలువు తీరడంతో అమ్మవార్ల దర్శనం కోసం భక్తులు అధిక సంఖ్యలో తరలి రావడంతో జాతర జనసంద్రంగా నిండిపోయింది. కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారం సమ్మక్క సారలమ్మ ల దీవెనలు పొందేందుకు భక్తులు బంగారం సమర్పిం చుకుని మొక్కులు తీర్చుకుంటున్నారు. సిఐ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఎస్సై చంద్ర కుమార్, పోలీసులు శాంతి భద్రతలు చేపడుతూ భక్తులకు ఎలాంటి అసౌర్యం లేకుండా అన్ని ఏర్పాట్లు చేసారు. జాతర కమిటీ చైర్మన్ పొన్నం చంద్రయ్య గౌడ్ ఎప్పటికప్పుడు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నారు.

## ముదిరాజ్ కుల సంఘం ఐక్యతకు,అభ్యున్నతికి కృషి చేయాలి

**- మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు తొగరు శ్రీనివాస్**

**సూర్య జూలపల్లి**



నూతనంగా ఎన్నికైన ముదిరాజ్ కుల సంఘం అధ్యక్షులు కులస్తులను ఐక్యం చేస్తూ, కుల సంఘం అభ్యున్నతికి,సంక్షేమానికి, సామాజిక, ఆర్థిక రాజకీయ, సాంస్కృతిక రంగాల్లో పురోభివృద్ధికి కృషి చేయాలని గ్రామ సర్పంచ్,మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు తొగరు శ్రీనివాస్ అన్నారు. ఇటీవల జరిగిన ముదిరాజ్ కుల సంఘం ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన అధ్యక్షులు పెసరు రమేష్, డైరెక్టర్లు బొజ్జ మల్లయ్య,బొజ్జ పెద్దులు,పెసరు కోటయ్య,గుర్రం లక్ష్మీనర్సయ్య లను సర్పంచ్ శ్రీనివాస్ గ్రామ పంచాయితీ ఆవరణలో శాలువాలతో సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజ్ కుల సంఘం నిర్దేశించుకున్న లక్ష్యాలను నెరవేర్చడంలో అధ్యక్షులు,డైరెక్టర్లు తగిన రీతిలో,బాధ్యతాయుతంగా కుల సంఘానికి సేవకులుగా పని చేసి చెరగని ఖ్యాతి గడించాలని సూచించా రు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జెల్ల కనుకయ్య,వార్డు సభ్యులు,తీగల అశోక్,పెసరు లచ్చయ్య, కల్లెపెల్లి పోచాలు,మహేందర్, అంజయ్య, గ్రామ స్తులు రాజ్ కుమార్,నల్లల నరేష్,భైర ఎల్లయ్య సంకెండ్ల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల్లో చైతన్యం పెంచడానికి మీడియా పాత్ర కీలకం

**- ఎం.వి.ఐ. కంచి వేణు**

**సూర్య హుజురాబాద్**



భద్రతా నియమాలు పాటించకపోవడంతో రోడ్డు ప్రమాదాలతో ఎంతోమంది ప్రాణాలు కోల్పోతు న్నారని, భద్రత నియమాలపై ప్రజల్లో చైతన్యం పెంచడంలో మీడియా పాత్ర కీలకమని హుజురా బాద్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు అన్నారు. గురువారం అయిన మాట్లాడుతూ... రోడ్డు ప్రమాదాలు తగ్గించడంలో ప్రతి ఒక్కరి బాధ్యత కీలకమనీ అన్నారు. రోడ్డు భద్రత నియమాలు చాలామందికి తెలియక పోవడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, కొంతమందికి తెలిసి కూడా పాటించకపోవడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ప్రతిరోజు జరిగే అనేక రోడ్డు ప్రమాదాలు కేవలం భద్రత నియమాలు పాటించకపోవడం వల్ల జరుగుతున్న వేనని అన్నారు. రోడ్డు ప్రమాదాలలో ప్రాణాలు పోగొట్టుకున్న కుటుంబాలు పెద్దదిక్కు లేక ఎన్నో అవస్థలు పడుతున్నాయని అన్నారు. అందువల్ల ప్రజల్లో రోడ్డు భద్రత నియమాల పట్ల అవగాహన పెంచేందుకు ప్రభుత్వం జాతీయ రోడ్డు భద్రతా మాసో త్సవాలను జరుపుతుందని అన్నారు. ప్రజల్లో చైతన్యం తీసుకొని రావడంలో మీడియా పాత్ర చాలా కీలకమని అన్నారు. భద్రతా నియమాలు పాటించక పోవడం పట్ల జరుగుతున్న నష్టాలను మీడియాలో విస్తృతంగా ప్రచారం చేయడం వల్ల ప్రజల్లో కొంత మార్పు వస్తుందని అన్నారు. ప్రజల్లో చైతన్యం పెంచడం కోసం మీడియా చేస్తున్న ప్రయత్నం గొప్పదని ఆయన అన్నారు.

## మహిళా సంఘాల నూతన భవనాలకు కోటి మంజూరు

**సూర్య - కథలాపూర్**



మండలంలోని పలు గ్రామాలకు స్వశక్తి మహిళా సంఘాల భవనాలకు ఒక కోటి రూపాయలు నిధులు మంజూరు అయినట్లు గురువారం ఐకెపి ఎ పి ఎం చిన రాజయ్య తెలిపారు. తాండ్రియాల మూడు మహిళా సంఘాలకు రూ: 30 లక్షలు, సిరికొండ మూడు మహిళా సంఘాలకు రూ:30 లక్షలు, కథలా పూర్ రెండు భవనాలకు రూ: 20 లక్షలు, దులూరు,పెగ్గెర్ల మహిళా సంఘాల భవ నాలకు పది లక్షల చొప్పున మహాత్మ గాంధీ ఉపాది హామీ పథకం కింద మంజూరు అయ్యాయని అన్నారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సోఫార్సు మేరకు ఈ నిధులు మంజూరు చేసిందని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అజీమ్, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు వేగ్యారపు శ్రీహరి తెలిపారు. కాగా ఈ నిధుల మంజూరు పట్ల మహిళా సంఘాల సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

## విధులలో చేరిన అడ్రియాల పీ.ఓ జనార్దన్

**సూర్య సెంటినరీ కాలనీ**



అడ్రియాల గని ప్రాజెక్ట్ ఆఫీసర్ కోడేం జనార్దన్ గురువారం విధులలో చేరా రు. ఈయన 52 రోజులుగా దీర్ఘకాలిక సెలవులలో ఆస్ట్రేలియా దేశానికి వెళ్లారు. ఇప్పటి వరకు ఇంచార్జ్గా ప్రాజెక్ట్ ఆఫీసర్ గా ఉన్న ఎస్ఓటు జీఎం బండి సత్యనారాయణ ఆయనకు బాధ్యతలు అప్పగించారు.

## గద్దెల వద్దకు చేరుకున్న సమ్మక్క

**సూర్య-గోదావరిఖని:**



గోదావరిఖని మినీ మేడారం మహాజాతరలో కీలక ఘట్టం ఆవిష్కృతమైంది. లక్షలాది మంది భక్తుల ఎదురుచూపులకు తెరదించుతూ సమ్మక్క గద్దెపైకి చేరుకుంది. భక్తుల జయజయ ధ్వానాల మధ్య అమ్మవారిని కోయ పూజా రులు గురువారం సాయంత్రం గద్దెలపైకి చేర్చారు. నృత్యాలు, కొమ్ముబూర వాద్యాలు, శివసత్తుల పూనకాలతో పారవశ్యం నెలకొంది. ఎదుర్కోలుతో సమ్మక్క కు స్వాగతం పలికిన భక్తులు వనదేవతల ప్రతిష్ఠ కార్యక్రమాన్ని తిలకించేందుకు పోటీపడ్డారు. బుధవారం సారలమ్మ గద్దె పైకి రాగా ఇవాళ గద్దెపైకి సమ్మక్క తల్లి ఆగమనంతో నిండు జాతర ఆవిష్కృతమైంది. సమ్మక్క తల్లి గద్దెల వద్దకు చేరుకోవడంతో కాసేపు దర్శనాలను నిలిపివేశారు. పూజా రులు సాంప్రదాయబద్ధంగా నిర్వహించిన పూజల అనంతరం యధావిధిగా దర్శనాలను కొనసాగించారు. శుక్ర, శనివారాలు భక్తుల దర్శనార్థం వనదేవతలు గద్దెలపైనే ఉంటారు.

## రామగుండం బల్దియాలో 168 నామినేషన్లు

**సూర్య-గోదావరిఖని**



రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కు సంబంధించిన 60 డివిజన్లకు ఫిబ్రవరి 11న జరగబోయే ఎన్నికల్లో పోటీ చేసే 150 మంది అభ్యర్థులు గురువారం 168 మంది నామినేషన్లు దాఖలు చేశారు. 46వ డివిజన్ నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మహంకాళి స్వామి నామి నేషన్ దాఖలు కార్యక్రమం లో రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు. మొత్తం 150 మంది అభ్యర్థులకు గాను 168 నామినేషన్ పత్రాలు దాఖలు చేయగా, ఇందులో బిజెపి నుండి 32, సిపిఐ(ఎం) నుండి మూడు, కాంగ్రెస్ నుండి 68, టిఆర్ఎస్ నుండి 35, ఇతర రిజిస్టర్డ్ పార్టీల నుండి 17, ఇండిపెండెంట్ అభ్యర్థులు నుండి 26 నామినేషన్లు దాఖలు అయినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. మొదటి రోజు బుధవారం 13 నామినేషన్ దాఖలు కాగా, ఇప్పటివరకు మొత్తం 181 నామినేషన్లు దాఖలు అయ్యాయి. శుక్రవారం చివరి రోజు కావడంతో పెద్ద ఎత్తున ఎన్నికల్లో పోటీ చేసే ప్రధాన అభ్యర్థులు నామినేషన్ పత్రాలు దాఖలు చేయనున్నారు.

## జమ్మికుంట మున్సిపాలిటీకి రెండు రోజుల్లో 99 నామినేషన్లు

**సూర్య జమ్మికుంట**




వచ్చే నెల 11న జరగనున్న జమ్మికుంట మున్సిపాలిటీ పాలకవర్గం ఎన్నికల లో గురువారం రెండో రోజున మొత్తం 88 నామినేషన్లు దాఖలు అయ్యా యి 30 వార్డులకు జరగనున్న ఈ ఎన్నికలలో మొత్తం 34455 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించనున్నారు. ఇందులో పురుషులు 16815 మంది, మహిళలు 17639మంది ఉన్నారు. బుధవారం రెండో రోజున పలు వార్డులలో 88 నామినేషన్ల దాఖలు అయ్యాయి రెండు రోజుల్లో 99 నామినేషన్లు దాఖలు అయ్యాయి ఇందులో బీజేపీ నుండి29 కాంగ్రెస్ నుండి 28 బి ఆర్ఎస్ నుండి 21 ఇండిపెండెంట్ సభ్యులు 14 ఇతర పార్టల నుండి 7 నామినేషన్లు దాఖలు చేశారు మున్సిపాలిటీ కార్యాలయంలో మూడు రోజులపాటు కొనసాగనున్న నామినేషన్ల స్వీకరణ కార్యక్రమానికి పోటీ చేసే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేశారు.